ఈ విషయం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నదని అధికార వర్గాలవారు తెల్పుతున్నారు. అయితే ఏవే సరుకులను ఎగుమతి చేయవచ్చునో నర్వే జరిపే అవకాశాలు మాత్రం ఉన్నాయి.

వచ్చే మూడు నాలుగేళ్లలో భారత దేశం పరి పంట పండించడంలో ముందడుగువేయగలిగినట్లయితే, ఈ దేశాన్ని బియ్యం ఎగుమతి దారుగా అభివృద్ధి పరచాలని కొందరు నిపుణులు అభిప్రాయం పడుతున్నారు. సూతన పరి వంగడాల వినియోగం మూలంగా ఆహార వ్యవసాయ శాఖ దేశ వ్యాప్తంగా అధికోత్పత్తిని సాధించే సూచనలు అప్పుడే కనిపిస్తున్నాయి.

ఈ లక్ష్యాన్ని సాధించేందుకు గతసంవత్సరానికి పలెనే ఈ ఏడు కూడా 30 కోట్ల డాలర్లు పెలువ చేసే రసాయనిక ఎరువులు దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం తలపెట్టింది. దీనితో పాటు దేశంలో ఎరువుల ఉత్పత్తిని పెంచాలని కూడా సంకల్పించింది.

ఉత్తరాది అంతా నీటిపారుదల సదుపాయాలు కల్పించేందుకు ఇతోధికంగా ధనం ఖర్చు చేస్తున్నారు.

ఉల్లిపాయలు, పండ్లు, కాయగూరలు, వంటి సరుకులను ఎగుమతి చేసేందుకు భారతదేశం గట్టిగా ప్రయత్నించ వచ్చునని కూడా అమెరికా నిపుణులు పేర్కొన్నారు. భారతదేశం అనతికాలంలోనే ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధింప గలదని వారు విశ్వసిస్తున్నారు.

ప్రస్తుత సమృద్ధి దృష్ట్యా రైతులు, రాష్ట్ర ప్రభుత్వాలు అధికోత్పత్తి సాధన విషయంలో పేర్వా దోరణిని అనుసరించే ప్రమాదం ఉన్నది. అందువల్ల సేలురకం విత్తనాలపై రైతులు ఆసక్తి తగ్గిపోకుండా చూచి, వాటిని పెంపకబడిన ప్రాంతాలలో వినియోగించ వలసిందిగా వారికి సచ్చ చెప్పడమే ఈ నాటి సమస్య అని ఈ నిపుణులు భావిస్తున్నారు.

రైతులు తగిన ధర లభించి, ఎరువులు మెరుగైన సదుపాయాలు సవ్యంగా సరఫరా అయినట్లయితే, భారత దేశం ఆహారధాన్యాల దిగుమతులను పూర్తిగా మానుకోవడంఏమంత కష్టం కాదని కూడా నిపుణులు భావిస్తున్నారు. (నాఫెన్)

—:o:—

టాక్సీలో ముందుగుండు దొంగ రవాణా: ఇద్దరు నాగుల అరెస్టు

సోనాపూర్‌వద్ద పోలీసుల నిఘా ఫలితం

గౌహతి, ఏప్రిల్ 28: టాక్సీలో భారీ పేలుడు సామానులను దొంగతనంగా తీసుకుని పోతూ వున్న యిరువురు నాగవిద్రోహులను గత రాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

ఈ విద్రోహి నాగులు యిక్కడకు 14 మైళ్ల దూరంలో గల సోనా పూర్‌వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. ఈ టాక్సీ శివసాగర్ జిల్లాలోని బోర్జుల్‌కు పుండుగుండు సామానులు తీసుకుని పోతున్నది. పోలీసు అధికారులకు ముందుగానే వర్తమానం అంది అటకాయించి వారిని అరెస్టు చేశారు. టాక్సీడ్రైవర్‌ని, గౌహతిలోని ఒక రిక్షా డ్రయివర్‌ని, మరొక యువకుని కూడా అరెస్టు చేశారు.

టాక్సీ సొంతదారుని, గౌహతిలోని ఒక రాళ్ళ గని పోర్‌మాన్‌ని కూడా పోలీసులు అరెస్టు చేశారు.

ఇలాగే పెద్ద పేలుడు సరుకులను దగ్గిర వుంచుకున్నందుకు గతవారం ఒక నాగ విద్రోహిని అరెస్టు చేశారు.

ఈ విద్రోహ నాగాలను ప్రశ్నించినమీదట వారే లోగడ చాలా పర్యాయాలు పేలుడు పదార్థాలు దొంగరవాణా చేశారని తెలియ వచ్చింది.

గతవారం అరెస్టయిన నాగా రైలుప్రయాణికునిగా వేషం వేసుకున్నాడు. అతనిని, అతనికి ఫ్యాన్ యిచ్చిన వానిని అరెస్టు చేశారు.

నాగ నాయకుల లొంగుబాటు

ఇంఫాల్, ఏప్రిల్ 28: నలుగురు ప్రముఖ అజ్ఞాత నాగ నాయకులు ఏప్రిల్ 16 వ తేదీన ఉఖ్రుల్‌వద్ద సివిల్ అధికారులకు లొంగిపోయారని ఇక్కడకు ఆలస్యంగా అందినవార్తలు తెల్పుతున్నాయి.

—:o:—

సంతంత్ర పార్టీ మహాసభ వాయిదా

భువనేశ్వర్, ఏప్రిల్ 27: వచ్చే జూన్ 1, 2 తేదీలలో ఇక్కడ జరగవలసివున్న స్వతంత్ర పార్టీ జాతీయ మహాసభ అక్టోబరుకు వాయిదా పడినట్లు పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అయితే పార్టీ జాతీయమండలి, కార్యవర్గాల సమావేశాలు మద్రాసులో జూన్‌లో జరుగగలవని ఆయన తెలిపారు.

ఇజ్రేల్ సైనిక విన్యాసాలు

(1 వ పేజీ తరువాయి)

సమితి సైన్యాధికారి జనరల్ ఆల్‌బుల్ సుంచిశదు చేరిన వర్తమానం తెలుపుతున్నది.

గ్రీనిచ్ కాలమానం ప్రకారం ఉదయం 8—17 గంటలకు భారీ పిరంగిపాకులు, 8 తుప్పులలో ఇజ్రేల్ సేనలు కాల్పులుజరిపినట్లు కంటారాలోని సమితి పరిశీలక బృందం చౌకీ నుంచి వర్తమానం అందినదని జనరల్ బుల్ తమసంబేశంలో పేర్కొన్నారు. ఈజిప్టు సైనికులు ఎదురు కాల్పులు జరిపారని, 9.15 గంటలకు కాల్పు విరమణ పునరుద్ధరింపబడిందని ఆ వార్త తెలిపింది.

పాకిస్తాన్ తీర్మానం

ఇజ్రేల్ తన 20వ వార్షికోత్సవ సందర్భంగా ఎచ్చే గురువారం నాడు జెరూసలెంలో సైనిక కవాతు జరిపేందుకు చేస్తున్నయత్నాలను విరమించవలసిందిగా కోరుతూ భద్రతా మండలిలో పాకిస్తాన్ నేడొక తీర్మానం ప్రవేశ పెట్టింది.

యుద్ధ విరమణ ప్రాంతంలో ఎక్కడికైనా సేనలను తరలించడానికి తమ ప్రభుత్వానికి "స్వేచ్ఛ కలదని ఇజ్రేల్ ప్రతినిధి యూసఫ్ తెకోవా పేర్కొన్న అనంతరం పాకిస్తాన్ ప్రతినిధి అగాషాహి సమర్పించిన స్వల్ప ముసాయిదాలో సైతం విధంగా పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని పాకిస్తాన్‌తో పాటు, భారత్, సెనెగల్ కూడా సంయుక్తంగా ప్రతిపాదించినది.

జోర్డాన్ కోరికపై భద్రతా మండలి నేడు సమావేశ మయింది. సమావేశారంభంలో ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఒక ప్రకటన చేస్తూ, తాను ఏప్రిల్ 20వ తేదీన ఇజ్రేల్ ప్రభుత్వానికి పంపిన లేఖలో, జెరూసలెంలో సైనిక కవాతు నిర్వహించడం వల్ల ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరగ గలదని, మధ్యప్రాచ్య సంక్షోభ పరిష్కారానికి చేస్తున్న కృషికి దెబ్బ కలుగ గలదని తాను స్పష్టం చేసినట్లు తెలియ చేశారు.

జోర్డాన్ ప్రతినిధి మహమ్మద్ ఎల్ ఫర్రా మాట్లాడుతూ ఈ ఏడాది జరిగేసైనిక కవాతుకు ప్రత్యేక ప్రాధాన్యత కందన్నారు.

—:o:—

రాష్ట్ర అసెంబ్లీ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఏప్రిల్ 29 వ తేదీన కర్నూలు వెళ్ళి, ఆ మరునాడు సంధ్యాలలో పురపాలక సంఘం సభలోను, అయకట్టుదారుల సభలోను పాల్గొంటారు. మే 2 వ తేదీన రాజధానికి తిరిగి చేరుతారు.

సిరెంజీలను తాకరాదని విశాఖ ఆస్పత్రి హౌస్ సర్జన్ల నిర్ణయం

(వ్యక్తిగత విలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 28: ఉద్యోగ విధులు నిర్వహిస్తుండగా హౌస్ సర్జన్ల చేతులలో సగిరి పోయిన, సిరెంజీలను, తదితర గాజు సామాన్లను వారి ఖరీదు కట్టి ఇవ్వాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు నిరసనగా నేటి నుంచి సిరెంజీలను, తదితర గాజు సామాన్లను వినియోగించని పని చేయరాదని కింగ్ జార్జి ఆస్పత్రి హౌస్ సర్జన్ల సంఘం నిర్ణయించుకున్నది.

ఈ ఉత్తర్వులను తమపరిధియనుసరించి తమ సంఘం ప్రభుత్వాన్ని కోరిందనీ, అందుకు సమాధానంగా ప్రభుత్వం తన ఉత్తర్వులను రద్దు చేసుకొనక పోగా, మరింత్ బిగించిందనీ సంఘ కార్యదర్శి తెలియజేశారు.

అందువల్లనే సిరెంజీలను, తదితర గాజు సామాన్లను వినియోగించి పని చేయరాదని హౌస్ సర్జన్ల సంఘం తీర్మానించుకున్నదని కూడా ఆయన చెప్పారు.

ఆస్పత్రిలో 60 మందికి పైగా హౌస్ సర్జన్లు ఉన్నారనీ, అయితే సిరెంజీలను వినియోగించి పని చేయరాదని వారు నిర్ణయించుకొనడం వల్ల ఆస్పత్రి పనికి అంతరాయం కలుగదనీ, అసిస్టెంట్ సర్జన్లు, ఇంజెక్షన్లు ఇస్తారనీ, ఆర్. ఎం. ఒ. శ్రీ భద్రయ్య తెలియ జేశారు.

విద్యార్థుల సాధక బాధకాలు

ప్రభుత్వం సానుభూతి: మంత్రి చవాన్ వివరణ

నాగపూర్, ఏప్రిల్ 27: విద్యార్థులకుగల యిబ్బందులను పరిష్కరించాలని ప్రభుత్వం ఆసక్తిలో ఉన్నదని దేశీయాంగమంత్రి శ్రీ వై. బి. చవాన్ నడిక్కడ పేర్కొన్నారు.

వైద్య కళాశాల విద్యార్థులలో వారి సాధకబాధకాలను శ్రీ చవాన్ నేను ఇష్టాగోష్ఠిగా చర్చించారు.

మార్చి 21వ తేదీన పోలీసులు జరిపిన లాఠీచార్జీపైన, సంఘటనలపైన విచారణ జరపాలని కోరిన విద్యార్థి ప్రతినిధులను కలుసుకోవడానికి ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ సెంటరాగా శ్రీ చవాన్ వైద్య కళాశాలను సందర్శించారు. ప్రభుత్వం న్యాయ విచారణ జరిపించగలదని శ్రీ చవాన్ చెప్పినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రంలో కొత్త కళాశాలలు ప్రారంభించడానికి ముందుగా ఉన్న కళాశాలల పరిస్థితిని మెరుగు పరచడం అవసరమని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

సర్జన్ జనరల్ పదోన్నతి కళాశాల డీన్‌లు కూడా చర్చలలో పాల్గొన్నారు. (యు. ఎన్. ఐ.)

—:o:—

ఈజిప్టు, ఇజ్రేల్ దళాలమధ్య కాల్పులు

ఇస్మాలియా, ఏప్రిల్ 27: ఇస్మాలియాకు సమీపంలో ఎ ఫయద్ ప్రాంతంలో ఈజిప్టు, ఇజ్రేల్ సైనికదళాల మధ్య నేడు కాల్పులు జరిగాయని ఈజిప్షియన్ అధికారులు ప్రకటించారు.

కాల్పులు 15 నిముషాలపాటు జరిగాయి.

రాజీనామా ఆమోదానికి కారణం

హైదరాబాదు, ఏప్రిల్ 27: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా కేంద్ర ఉక్కుగనుల శాఖమంత్రి డా. చెన్నారెడ్డి తక్షణం తమపదవికి రాజీనామా ఇవ్వాలని రాజ్యసభసభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా మితవాద కమ్యూనిస్టు) నేడు ఒక ప్రకటనలో కోరారు.

శ్రీ భూపేష్‌గుప్తా తమ ప్రకటనలో ఇంకా ఇలా పేర్కొన్నారు. డా. చెన్నారెడ్డి ఆనీతిచర్యకు పాల్పడినట్లు నేరం నిర్ధారణం చేస్తూ హైకోర్టుఇచ్చిన తీర్పువల్ల కలిగే పరిణామాలగూర్చి డా. రెడ్డి ప్రధానమంత్రితో చర్చించవలసుకున్నారని వార్తలు వచ్చాయి. రాజీనామా చేయడానికిముందు చర్చించ వలసిందేమి ఉన్నది?

"కాబినెట్ పదవికి ఇలాంటివారిని ఎన్నుకొనడంగూర్చి ప్రధానమంత్రి ఏమి అనుకుంటున్నారో మనకు తెలియదుగాని, ఆయన సుప్రీం కోర్టుకు అప్పీలు చేసుకో దలచారనే నెపం మీద డా. రెడ్డిని కేబినెట్ పదవిలో కొనసాగనివ్వనారు. తీవ్ర నేరాలకు జేయులిక్షన్ పొందిన వ్యక్తికి, కేవలం అప్పీలు చేసుకున్నంత మాత్రాన కొన్ని సందర్భాలలో జామీనుమీద విడుదలయ్యే అవకాశాలు కూడా ఉండవు. ఎన్నికల పట్టం క్రింద డా. రెడ్డి తీవ్ర నేరాలు చేసినట్లు, బుజువైంది." (యు. ఎన్. ఐ.)

ఆకాశవాణి

మంగళవారం, ఏప్రిల్ 30

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 భక్తి రంజని 7.15 సుప్రభాతం 7.45 సంకీర్తనం 7.55 భక్తిపుష్పాలు 8.30 వాద్య సంగీతం

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనితవాణి 1.40 చిత్రగీతము.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.25 ముఖ్యప్రకటనలు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.15 పద్యపఠనము 7.30 చిత్రగీతము 8.30 తేనె జల్లు 9.30 విజయవాడవరి 10.40 జనగణమన.

హైదరాబాద్—బి

(283 మీ)

మ. 2.00 సుబద్ధ సంగీత 2.30 సుబద్ధ సంగీత

రా. 7.30 అంబాదాస్ ఆస్పే: ఖయాల్ 8.00 మరాటీ భోరలకు 8.40 అంబాదాస్ ఆస్పే: ఖయాల్ 9.00 చిత్రపటాసే 10.00 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సుప్రభాతం 6.50 వాద్య సంగీతం 7.15 ప్రపంచ సీతారాం: రేణువు

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పనివాణి.

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.15 పురాణ కాలక్షేపం 6.30 చిత్రతరంగిణి 7.15 సంగీతము 7.45 రేడియో విజ్ఞానవాహిని 8.00 లలిత సంగీతం 8.40 ప్రాదేశిక సుగంధసంగీత 9.30 రుక్మిణి కళ్యాణం 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 8.00 వాద్యగోష్ఠి 8.30 వాద్య సంగీతం 8.45 గీతమంజరి 9.15 కొత్తపల్లి రామకృష్ణారెడ్డి: వీణ 9.15 రాధం పుష్పవనం: నాట్యం 10.30 మధురగీతం.

మ. 11.55 ప్రాంతీయ సెయిదిగల్ 12.30 నాట్యం 1.30 వాద్యగోష్ఠి 1.45 చిత్రగానం

సా. 5.30 కొత్తపల్లి రామకృష్ణారెడ్డి: వీణ 5.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.15 జనతా నగర్ 8.45 పెద్దిపై 10.00 గీతమాలిక 11.00 జనగణమన.

—:o:—

పార్లమెంటులో మంత్రుల హామీలు

2200లోను 1694 అమలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: 1967 పార్లమెంటు ఉభయ సభలలోను మంత్రులు సుమారు 2200 హామీలు యిచ్చారు. పిటిలోక్ సభలో 1621, రాజ్య సభలో 495 హామీలు ఇచ్చారు.

ఈ ఏడాది కాలంలోను 1694 వాగ్దానాలను అమలు చేశారు.

పార్లమెంటరీ వ్యవహారాల శాఖ 1967 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలో యీ విషయం పేర్కొన్నారు. ఈ నివేదికను నేడు పార్లమెంటు సభ్యులకు అందజేశారు.

వ్యాపారము

మీకు రా. విస్తరించుటకు పెట్టుబడి పెట్టించు మీ పేరు మీ ఊరు ఏ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఖాతా పొందండి. డబ్బు ఆదా చేస్తుంది.

I. L. Sanson & Co., (AP)M-10)
P. B. 1288, Delhi-6

మీ యోగ్యత యోగ్యత

ఎవరికైనా, ప్రత్యేక పోటీలు లేకుండా 250 ఉద్యోగాలకు ఆయుధాలతో తిరువారూర్ ఫిక్స్‌ఆఫ్. ప్రపంచప్రభ్యాతగాంచిన డా. (ప్రపంచం DHS. DEH పాస్)డిప్లొమా జర్మనీ, స్విట్జర్లాండ్ DDR లో తయారు చేయబడిన పేటెంటులు, చాలా విశ్వసనీయతలు. వివరాలకు: ఇండియా సెంట్రల్ ఫ్యాక్టరీ బ్యూరో, 3304, కంపెనీస్ఫీ, మద్రాసు-1

వజ్రములు & నగలు
హాల్‌మార్క్ 22 క్యారెట్ బంగారం
రకరకాల వజ్రములు
విరసని జ్యూయలర్స్
వచ్చి కొనండి.
స్థాపితము 1893
112, నేతాజీరోడ్, మద్రాసు—1
పిరికండిషన్డ్ స్టోర్ హౌస్
పని వేళలు ఉ. 9—1 &
సా. 3—7. ఆదివారం శలవు.

స్త్రీలు, పిల్లల, ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి, విశాఖపట్టణం-1
రీ బెండరు నోటీసు

విశాఖపట్టణంలోని స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రికి 1968—69 సంవత్సరమునకు అనగా తే. 1-6-68 నుండి 31—3—1969 వరకు ఈ దిగువ సుదూరింపబడిన ఆహార పదార్థములు, ఇతర సామానులు సరఫరాచేసే నిమిత్తం సీల్డు టెండర్లు టూస్టికేటులో స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి సూపరింటెండెంటువారికి, వారి ఆఫీసులో తే. 20—5—1968 సోమవారం రెండు గంటలవరకు తీసికొనబడును.

6 వ గ్రూపు— (1) ఉల్లిపాయలు
(2) విదేశీ కూరగాయలు

8 వ గ్రూపు— (1) కర్రలు
(2) బొగ్గులు (కర్రలు)

ప్రతి ఒక్క గ్రూపుకు టెండరు ఫారములు, కావలసిన సామానుల వివరాలు, రెండు టెండరు ఫారములు, ఆయుధాలకు సంబంధించిన టెండరుదారుల ఆఫీసుమండి సంబంధము. ప్రతి ఒక్క గ్రూపుకు ఫారము వగైరాకు రూ. 5—00 లు (ఐదు రూపాయలు) చెల్లించవలయును. సదరు రుసుము ప్రత్యేక చలానుద్వారా "రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా"లోగాని, "స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా" యే బ్రాంచిలోనైనాగాని, గవర్నమెంటు ట్రెజరీలోగాని, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు జమలో "XXIII మెడికల్—జి. మినలేనియస్" హెడ్‌క్రింద చెల్లించి సదరు చలాను టెండరు ఫారములు పొందుటకు దాఖలుచేసే దరఖాస్తుతో జతపరచి పంపవలెను. టెండరు ఫారములు ప్రతి సెట్టునకు రూ. 0—20 పైసలు (ఇరువది పైసలు) వంతున అమ్మకంచేయబడును. ఫారములు సెట్టు సమ్మయిచేసినందుకు అస్పత్రి ఆఫీసులో నగదుగా వెర్లించవలెను.

తే. 1—10—1967 న గాని, తరువాతగాని తపాసీల్దారువారినుండి పొందిన సార్టిఫికేటు నకలుకాపీ, ఏ ఒక గజెటెడ్ ఆఫీసరుచేత ధృవపరచి చెయించి అయినా పంపవచ్చును. సేల్సుటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు, ఇన్‌కమ్‌టాక్సు వెరిఫికేషన్ సర్టిఫికేటు నిర్ణీత ఫారములలో తీసికొని, అవి కూడా టెండరు ఫారములలో జతపరచి పంపవలెను.

(సం॥) సి. వి. రమణి,
సూపరింటెండెంటు
స్త్రీలు, పిల్లల ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి,
విశాఖపట్టం.

నాటి లేనిదే ఈ నంబర్ టెన్ ఎడ్వర్టయిజ్‌మెంట్

గొప్పలే చెప్పుకుంటున్నాం. ప్రతి నంబర్ టెన్ సిగరెట్ చేసేదడే. ప్రతి ఎడ్వర్టయిజ్‌మెంటూ 100కి 100 పాళ్లూ యీ బ్రాండు ప్రతి బింబమే . . . దేశంలో అందరికీ ఎంతో ప్రియమైన ఒకానొక సిగరెట్‌కు సూపర్ సేల్స్‌మన్.

నేడే ఆ సుదినం!
ఈ ఎడ్వర్టయిజ్‌మెంటు చదివి మరీ నిర్ణయించండి.
"నేను ఏదైనా ఒక్క సూరే ప్రయత్నిస్తా."
ఓ ప్యాకెట్ నంబర్ టెన్ కొనండి.
పరీక్షించి కాలు మీద కాలేసుకొని మరీ కాల్చండి . . . ప్రపంచంలో మనందరికీ అత్యంత ప్రియమైన సిగరెట్ నంబర్ టెన్నే
మీరు కోరేదని మేము రుజువు పర్చేందుకు మంచి అవకాశం ఇదే! "గాలిలో దీపం పెట్టి చేయడా నీదే భారం" అని ఆశం.
కాదండీ. మా సర్వస్వం దానికే ధారపోస్తున్నాం!

- భారత దేశంలో పొగాకు సమృద్ధిగా పండే ప్రదేశాలకు మేము వేటలా వెళ్లి లైందుకు తగిన నాణ్యమైన వర్జీనియా పొగాకును ఏర్చి మరీ కొంటాం.
- అంతే కాదు. ఈ పొగాకు బాగా పరిపక్వమయ్యేలా మేము శీతోష్ణపు గోడౌన్లలో నెలల కొద్దీ వుంచుతాం.
- పొగాకు నెరిగిన మా మేధావులు స్వయంగా దగ్గరుండి మరీ యీ బ్లెండింగ్ చేయిస్తారు.
- మేము సిగరెట్ తయారు చేసి, ప్యాక్ చేసి సమశీతోష్ణ ప్రదేశంలో నిల్వచేస్తాం.

మా ఏర్ కండిషన్డ్ ఫ్యాక్టరీ నుండి తయారవే నంబర్ టెన్ సిగరెట్ ఘాటు, రుచి అద్భుతంగా వుంటుంది.

• కాల్చి చూడండి. అంతకంటె మేము ఏమి చెప్పగలం...

నేషనల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

హైలీ సలాసికి ఢిల్లీలో ఘనస్వాగతం

(1 వ పేజీ తరువాయి)

పురం తెలుసుకొనేందుకై వచ్చామని, ప్రపంచాన్ని నేడు బాధిస్తున్న సమస్యల విషయంలో ఇరుదేశాలు అనుసరించదగు విధానాన్ని రూపొందించే చర్చలు జరుపగలమని ఆయన పేర్కొన్నారు.

భారత్—ఇతియోపియాలు విబంధ విధానాన్ని ఏమి చెయ్యకుండా ఉండటం అనే అర్థం కాకుండా, సరియైన అర్థంలో స్వీకరించాయని శ్రీ హైలీసలాసీ అన్నారు. "మనం అగ్రకూటములకున్నతిరేకులమైనామనంటుకిపోతే మూడోకూటమిగా ఏర్పడాలసుకోవటంలేదు. మన ప్రపంచశాంతికి భంగకరంగా ఒక దానితో ఒకటి అగ్రకూటములు తలపడకుండా శాంతిని కాపాడే రీతి మన పలుకుబడి వాడాలనే ధ్యేయం పెట్టుకొని ఉన్నాం"

రాష్ట్రపతి డా. జకీర్‌హుస్సేన్ తమ ఉపన్యాసంలో శ్రీ హైలీసలాసీ పరిపాలనలో ఇతియోపియా సాధించిన ప్రగతిని ప్రస్తావించారు. నవ ఇతియోపియా నిర్మాత అన్న బిరుదం మీకు సార్థకమైనది అని అభినందించారు. "మీ కృషి మూలకంగా ఇతియోపియా ఆఫ్రికాలో నాయకత్వంగల దేశం అయినది. ఒ.ఎ.యు.కు అడిస్‌అబాబా స్థానమైంది అని డా. జకీర్‌హుస్సేన్ పేర్కొన్నారు.

"భారత్‌లోని మలబార్ తీరంలో పురాతన చర్చికీ, ఇతియోపియాలోని పురాతన చర్చికిగల సంబంధం 2 వేల ఏండ్లనాటిది. ఈ సుదీర్ఘ కాలంలో భారత విదేశాలనక్రింద ఉన్నదికాని ఇతియోపియా స్వాతంత్ర్యాన్ని కాపాడుకున్నది" అని పేర్కొని డా. జకీర్‌హుస్సేన్ 1947 తర్వాత ఇరుదేశాలు పరస్పరమైన విషయాన్ని వివరించారు.

ఎస్. ఎస్. ముఖర్జీ
(అ... రైల్వే మంత్రి)

ఇజ్రేల్

కరవుభత్యంలో తేడా తొలగించాలి

గుంటూరుజిల్లా విద్యుత్‌పనివారి సంఘం అభ్యర్థన

గుంటూరు, ఏప్రిల్ 27: రాష్ట్రవిద్యుత్ సిబ్బందికి, కార్మికులకు కరవుభత్యంలో గల వ్యత్యాసాన్ని తొలగించవలసిందిగా ఇటీవల ఇక్కడ జరిగిన ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి సిబ్బంది సంఘం గుంటూరుశాఖ నిర్వహణసభా సమావేశంలో ఆందోళనను వ్యక్తపరచారు.

ఈ సమస్య సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు రూపొందించవలసిందిగా కేంద్ర సంఘాన్ని కోరారు. పనివారి న్యాయమైన కోర్కెలపట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదన్నారు.

సమావేశానికి శ్రీ దేశిరాజు వెంకటరావు అధ్యక్షత వహించారు. జిల్లాలోని అన్ని కేంద్రాల నుంచి పనివారు హాజరయినారు.

విశాఖపట్నం, నెల్లూరు, కొత్తగూడెం, బందరు, ఏలూరు, విజయవాడలనుంచి ప్రత్యేక ఆహ్వానితులు కూడా హాజరయినారు.

రాష్ట్ర విద్యుత్‌సంస్థవారు అదనపు సిబ్బందిని మంజూరు చేసినట్లు చూపడంవల్ల సమావేశంవారు అసంతృప్తి వ్యక్తపరచారు

ఆ మంజూరులవల్ల పనివానికి వాస్తవంగా సమకూరే ప్రయోజనం లేదన్నారు. పనివారు నిరవధికంగా అదనపు బాధ్యతలను నిర్వహించలేరని అలా కొనసాగిస్తే వారి ఆరోగ్యం, శక్తి సామర్థ్యాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రమాణాలను అనుసరించి అదనపు సిబ్బందిని నియమించవలసిందిగా సంస్థను కోరారు. ఈ విషయమై కేంద్ర కార్యవర్గం తగినచర్య తీసుకోవాలన్నారు.

రక్షణ పరికరాల సన్నయి విషయంలో సంస్థవారిని వైఖరివట్ల అసంతృప్తిని వ్యక్తపరచారు. మే నెలాఖరులోగా ఈ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవడానికి జిల్లా కార్యదర్శికి అధికారం యిచ్చారు.

అనేక సంవత్సరాలుగా సేవచేస్తున్న పని వారి సర్వీసు క్రమబద్ధం చేయని విజయవాడ ఆపరేషన్ విభాగం మూపరింటెండింగ్ యింజనీర్ వైఖరివట్ల సమావేశంవారు అసంతృప్తిని వ్యక్తపరచారు. ఈ సమస్య విషయంలో అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవడానికి రీజియన్ కార్యవర్గం వారిని కోరారు.

ఈమే ఆఫరులోగా ఒంగోలు, గుంటూరు ఆపరేషన్ విభాగం డివిజనల్ యింజనీరు అవసరమైనంతగా ఉన్న బకాయిలు, ఇంక్రిమెంట్లు, సెలవు జీతాలు, సర్వీసు క్రమబద్ధం చేయడం తదితర ఒప్పందం కుదిరిన అంశాలపై చర్య తీసుకోవాలని అన్నారు. సెలవు దినాలలో పని చేసినవారికి అదనపు వేతనాన్ని చెల్లించాలన్నారు.

1964 నుంచి ప్రావిడెంట్‌ఫండ్ స్లిప్‌ల జారీచేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పదవీ విరమణ చేసిన వారి విషయం సాధ్యమైనంతత్వరగా పరిష్కారం కావాలన్నారు.

గుంటూరులో బోడంపాడురోడ్డు ప్రక్కగా ఉన్న విద్యుత్ సంస్థ వారి స్థలాన్ని పనివారి కాలనీ నిర్మాణానికి కేటాయించాలన్నారు.

గుంటూరులోని కన్నావారి తోటలో సెంట్రలు ఎక్సైజు భవనానికి సమీపంలో గల విద్యుత్‌సంస్థ వారి స్థలంలో కొంత భాగాన్ని జిల్లా సంఘం కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించవలసిందిగా కోరారు.

సంఘం సూచనలకు లెక్కలను ఆమోదించారు. అధ్యక్షులుగా శ్రీ డి. వెంకటరావు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. వరదామాత్మ, జిల్లా కార్యదర్శిగా శ్రీ జి. ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగ శ్రీ బి. పి. నాగేశ్వరరావు, శ్రీ పి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ ఎస్. సుబ్బారావు, కోశాధికారిగా శ్రీ సిహెచ్. శ్యామసుందర్‌రావులను, తదితర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగాఎన్నుకున్నారు.

——o:o——

లెనిన్ దినోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 22: ప్రపంచ సోషలిస్టు మహానాయకుడు శ్రీ లెనిన్ దినోత్సవం యీ నెలలో యిక్కడ భారత సోవియట్ మిత్ర మండలి, విజయవాడ శాఖ అధ్వర్యాన విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగింది. శ్రీ వి. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు జొన్నలగడ్డ రామలింగయ్య, కె. వి. ఎస్. ప్రసాద్, అట్లూరి పురుషోత్తం ప్రసంగించి శ్రీ లెనిన్ మహాశయుని జీవిత విశేషాల్ని వివరించి, పీడిత ప్రజల విమోచన ప్రవక్తగా, సామ్యవాద సమాజ యుగకర్తగా కీర్తించి జేజేలు అర్పించారు. శ్రీ రామకృష్ణారావు స్వాగతం పలికారు.

——o:o——

విజయవాడలో ఆంధ్రప్రదేశ్ వనరుపోషక పశు సంవర్ధక మహాసభలు

విజయవాడ, ఏప్రిల్ 23 : ఆంధ్రప్రదేశ్ ద్వితీయ వన పోషక పశు సంవర్ధక మహాసభలు విజయవాడలో మే నెలలో జరపటానికి నిశ్చయమైందని ఆంధ్రరాష్ట్ర వనపోషకుల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ వై. ఎం. కృష్ణారావు ప్రకటిస్తున్నారు.

ఈ మహాసభలలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పాల ఉత్పత్తి, పశుపోషణకు అవసరమైన గ్రాసము, దాణాల మొదలగు అంశాలు కూలంకషంగా చర్చించబడి తగు నిర్ణయాలు తీసుకోబడుతాయని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

3 కోట్ల 60 లక్షల జనాభాకు 2 కోట్ల పశుసంపద గల ఆంధ్రప్రదేశ్‌లో యీ మహా [illegible] పేరుగా చెప్పనక్కరలేదు.

రాష్ట్ర మెడికల్ మజ్దూర్ సంఘసభ

విజయవాడ, ఏప్రిల్ 23: ఆంధ్రప్రదేశ్ మెడికల్‌మజ్దూర్‌సంఘ మహాసభను యిక్కడ ప్రారంభిస్తూ, శ్రీదత్తాత్రేయ తెంగడి(ఎం.పి) వైద్యసిబ్బంది యొక్క ట్రేడ్‌యూనియన్ హక్కులను హరించటానికి కేంద్ర ప్రభుత్వం తంటాపెట్టుతున్నదని హెచ్చరించి, యీ నంకల్పాన్ని వ్యతిరేకించి ఆందోళన జరుపటానికి అవసరమైన సమిష్టికార్మిక శక్తి రూపొందించటానికి భారతీయ మజ్దూర్ సంఘం పూర్తిగా సహకరించేయగలదని హామీ యిచ్చారు.

వైద్య సిబ్బందియొక్క ప్రాముఖ్యతను గుర్తించి వారి వేతన, ఉద్యోగ విధుల, గృహ వసతి సౌకర్య సమస్యలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ దివ్వెల పిచ్చయ్య యీ మహా సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ మజ్దూర్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ నందిరాజు శ్రీహరిరావు ప్రసంగిస్తూ, ప్రస్తుతం ట్రేడ్‌యూనియన్ ఉద్యమం చాలానీరసస్థితిలో వుందని, కార్మికులలో ఉత్సాహంగాని, ఐక్యతగాని పెంపొందకపోగా, ఉద్యమ నాయకులు కార్మికులను తమ రాజకీయ స్వప్రయోజనాలకు బలిచేస్తూన్నారని ఆరోపించారు. కొన్ని కొన్ని సందర్భాలలో యజమానులలో చేతులు కలిపి కార్మిక వ్యతిరేక చర్యలకు పూనుకున్నారని విమర్శించారు. ఈ సందర్భంలో జాతీయ కార్మిక ఉద్యమాన్ని తీవ్రస్థాయిలోనిర్వహించాల్సిన అవశ్యకతను నిరూపించి గత 12 సంవత్సరాలలో భారతీయ మజ్దూర్ సంఘం లక్షలాది కార్మికులలో నవచైతన్యం కలుగ చేసిందని స్పష్టం చేశారు. శ్రీ టి. భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

అనంతరం ప్రభుత్వరంగంలో పని చేస్తున్న వైద్య కార్మికులను ప్రత్యేక శాఖగా వరిగించి ప్రత్యేక వేతనాలు యివ్వాలని కోరుతూ శ్రీ కె. ఆంజనేయులు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

వేతనాలు అనువ్రతులు, రోగులు,వైద్యులు పెరిగిన విస్తృతిలో కార్మికులను కూడా పెంచినిని భారాన్ని తగ్గించాలని యింకో తీర్మానం ద్వారా కోరారు.

వైద్య సిబ్బంది అత్యవసర సిబ్బందిగా పరిగణించబడినందున త్వరలో అందుబాటులో వుండేలాగున ఆసుపత్రులకు సమీపంలో వుచిత గృహవసతి కలుగ జేయాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ మజ్దూర్ సంఘానికి నూతన సంవత్సరానికి శ్రీయుతులు వై.వి. హనుమంతరావు(అధ్యక్షులు), పి. అమ్మేశ్వరరావు మేల్‌నర్సు (ఉపాధ్యక్షులు), కె.ఆంజనేయులు కాంపౌండరు (ప్రధాన కార్యదర్శి), వి. శ్రీధరరావు, రేడియోగ్రాఫర్, (కోశాధికారి)గా ఎన్నికైనారు. మరో 5 గురు కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైనారు.

దక్షిణ మధ్య రైల్వే సంఘం

విజయవాడ, ఏప్రిల్ 23 : దక్షిణమధ్య రైల్వే కార్మికసంఘం సర్వసభ్య సమావేశం యిక్కడ భారతీయరైల్వే మజ్దూర్ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. సోమశేఖరరావు అధ్యక్షతన జరిగే 1968—69 సంవత్సరానికి ఎన్నికల కార్యక్రమం నిర్వహింపబడింది. శ్రీ దత్తాత్రేయ తెంగెడే (ఎం. పి) యీ సమావేశంలో ప్రసంగించారు. శ్రీయుతులు వి.బి.ఎస్.ఆర్. శాస్త్రి (అధ్యక్షులు), వి. కృష్ణారావు, బి. వి. భగవర్, ఎం. ఆర్. ప్రభాకర్ (ఉపాధ్యక్షులు) ఎం. సోమశేఖరరావు ((ప్రధానకార్యదర్శి), టి. సీతారామయ్య, జి. ఆదివారాయణమూర్తి, పి. వెంకటేశ్వర్లు (కార్యదర్శులు), బి. డి. భాదిబాబ్ (కోశాధికారి), జి. రాములు (జోనల్ కార్యదర్శి), ఆర్. ఎం. నరసింగ్‌లాల్, కె. వెంకటరావు, డి.బి. చింతాల్కార్, ఆర్. ఆర్. బాంగలార్ (డివిజన్ కార్యదర్శులు), టి. బి. పటార్కర్, ఎస్. ఇందర్‌లాల్, బి. దమన్‌కార్, కె. రామకోటి, జి. బాబురావు, కె గోవిందాచారి, ఆర్. శాయన్న, వి. వెంకటేశన్ (కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైనారు.

కచ్ మాస్టర్ల శిక్షణ శిబిరం

విజయవాడ, ఏప్రిల్ 23 : కచ్‌వారం రోజులపాటు నిర్వహింపబడే కచ్‌మాస్టర్ల శిక్షణాలయానికి మొన్నటిరోజు యిక్కడ కంకిపాడు బి. డి. ఒ. శ్రీ కోకాచలపతిరావు ప్రారంభోత్సవంచేశారు. విజయవాడ భారత స్కౌట్సు అండ్ గైడ్సు అసోసియేషన్ అధ్వర్యాన నిర్వహింపబడుతున్న యీ శిక్షణశిబిరంలో కంకిపాడు మైలవరం పంచాయితీసమితులకు చెందిన 50 మంది ప్రాథమిక ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నారు. శ్రీయుతులు ఎస్.వి. రాజు, మోజెస్‌గార్గ సహాయంతో అసిస్టెంటు స్టేటు స్కౌటు ఆర్గనైజింగ్ కమీషనరు శ్రీ టి. ఎస్. ఎస్. శర్మ నిర్వహిస్తున్న యీ శిక్షణశిబిర ఆవశ్యకతనుగూర్చి స్థానికసంఘ కార్యదర్శి శ్రీ వెనుమాక పరీక్షిత ప్రసంగించారు.

శిబిరం ముగింపు

విజయవాడ, ఏప్రిల్ 22: ఆంధ్రప్రదేశ్ పాడక్టిలిటీకౌన్సిలు ఆధ్వర్యాన యిక్కడ 16వ తేదీనుండి కార్మికులకు నిర్వహింపబడుతున్న పని పరిశీలన అవగాహన శిక్షణ కార్యక్రమం నిన్నటితో సమాప్తమయింది. కౌన్సిలు అధ్యక్షులు శ్రీ ఎం.సీతారామారావు పీడ్కోలు ప్రసంగంచేసి యోగ్యతాపత్రాలు సమాకరించారు.



19వ తేదీనాడు ఢిల్లీలో జరిగిన 19వ రాష్ట్ర కార్మికమంత్రుల సమావేశంలో కేంద్ర కార్మికమంత్రి శ్రీ జైశుక్ లాల్ హాథీ ప్రసంగించారు. చిత్రంలో శ్రీ హాథీ [ముందున వున్నవారు] ప్రసంగించడం చూడవచ్చును.

ఉన్నత పాఠశాలల వార్షికోత్సవాలు

రాజోలు, ఏప్రిల్ 23:—రాజోలుహయ్యర్ సెకండరీ స్కూలు, గరల్స్ హైస్కూలు, శివకోడు హైస్కూలు వార్షికోత్సవములు ఈ నెల మొదటి వారములో రాజోలు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ మంగిన వేణుగోపాలం అధ్యక్షతను జరిగినవి. రాజోలు మహోన్నత పాఠశాలలో అనుకని వైద్యరాజుద్విభాష్యం వెంకట్రావు గురుభక్తిని గురించి ప్రబోధించారు. శ్రీ వెంపరాల కామేశ్వరరావు క్రమశిక్షణ గురించి ఉపన్యసించారు. సాయత్త బహుమతి ప్రదానము సమితి ఉపాధ్యక్షులు శ్రీ రుద్రరాజు భీమరాజు, వ్యాయామ బహుమతి ప్రదానోత్సవము రాజోలు సర్పంచ్ శ్రీ దారపురెడ్డి వెంకట్రామయ్య చేశారు. శ్రీ ద్విభాష్యం వారికి ఉపాధ్యాయ బృందము తదితరులు రూ 116 వరకు కానుకలుగా సమర్పించారు. 7వ ఫారములో హెచ్చుమార్కులతో ఉత్తీర్ణులకు రూ 20 — పైన్నులో హెచ్చు మార్కులు తెచ్చుకొనిన విద్యార్థికి రూ. 10 — వార్షిక విరాళమిచ్చినట్లుకు డాక్టరు వెంకటరావుగారు ప్రకటించిరి. శ్రీయుతులు ఆమంచి శ్రీరామారావు వెంపరాల కామేశ్వరరావు, చింతలపూడి నరసింహారావు టాండన్ హోటల్‌వారు మరికొన్ని ప్రత్యేక బహుమతులు వార్షికముగా నిచ్చుటకు అంగీకరించిరి. కువారి పి. అక్షిణ్మ భరతనాట్య ప్రదర్శన, విచిత్ర వేషములు "ఇదేమిటి" నాటకము ప్రదర్శించబడినవి. ప్రధానోపాధ్యాయులు శ్రీ అల్లూరు గోపరాజు వందన సమర్పణ చేశారు.

బాలికోన్నత పాఠశాలలో శ్రీయుతులు మంగిన సత్యనారాయణమూర్తి, వెంపరాల కామేశ్వరరావు విద్యార్థినులకు శ్రేయోదాయకమైన సూచన లిచ్చుచూ ఉపన్యసించి. రాజోలు సర్పంచ్ శ్రీ దారవు రెడ్డి వెంకట్రామయ్య బహుమతి ప్రదానంచేశారు. శ్రీ మంగిన సత్యనారాయణమూర్తి తమ శ్రీమతి పేర ఏటా రూ 50 — యస్.యస్.ఎల్.సి.లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణురాలైన బాలికకు బహూకరించ గలమని తెలియచేశారు. శ్రీయుతులు కసూర్తి వెంకటచలం, దారపురెడ్డి వెంకట్రామయ్యబాండప్‌హోటల్ మరి కొన్ని బహుమతులు ఏటా ఇచ్చుటకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ధృవ విజయము, తెల్లవారింది, సింధ్రిల్లా నాటకములు, విచిత్ర వేషములు ప్రదర్శించబడినవి. ప్రధానోపాధ్యాయులు శ్రీ బి.హెచ్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

శివకోడు హైస్కూలులో శ్రీ వేదుల లక్ష్మీ వృశింహశాస్త్రి సాహిత్యము—ప్రయోజనము అను అంశముపై ఉపన్యసించారు. శ్రీ వెంపరాల కామేశ్వరరావు విద్యార్థుల క్రమశిక్షణ—పెద్దల బాధ్యతలను గురించి ఉపన్యసించారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు శ్రీమతి కసూర్తి సుబ్బలక్ష్మి,విద్యార్థులకు శ్రీ మంగిన సత్యనారాయణమూర్తి బహుమతి ప్రదానం చేసిరి. పేటెంటు మందు, న్యాయముచట్టము, ఇదే దారి అను నాటికలు నృత్య ప్రదర్శనలు, విచిత్ర వేషములు బుర్రకథ చెప్పబడినవి. ప్రధానోపాధ్యాయులు శ్రీ వల్లూరు కృష్ణారావు వందన సమర్పణ చేసిరి. (స్వ. వి)

మొవ్వ పరిషత్ హైస్కూలు

మొవ్వ, ఏప్రిల్ 23 : మొవ్వ పరిషత్ హైస్కూలు ఇరువది యొకటవ వార్షికోత్సవము, కృష్ణాజిల్లా టీచర్సు గిల్డ్ అధ్యక్షులు శ్రీ మొవ్వ వెంకటకృష్ణారావు అధ్యక్షతన జరిగినది. శ్రీ మొవ్వ వెంకటకృష్ణారావుగారు జాతీయ పతాకావిష్కరణము గావించారు. అల్పాహారమిందు తరువాత మహాసభ ప్రారంభమైనది. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఘట్టి లక్ష్మీనారాయణ పాఠశాల వార్షిక నివేదిక సమర్పించారు. సభాధ్యక్షులు విజేతలకు బహుమతులందించారు. శ్రీ తాతినేని రామదాసు వందనసమర్పణ గావించారు.

ప్రగతి నికేతన్

విజయవాడ,ఏప్రిల్22:ఇక్కడ నిర్వహింపబడుతున్న "ప్రగతినికేతన్"వసతి విద్యాలయ ద్వితీయ వార్షికోత్సవం శ్రీ సోమపరపు సుబ్బారావు జాతీయజెండా ప్రతిష్ఠాపనతో ప్రారంభమయింది. పెద్దలకు బాలబాలికలకు అల్పాహారం విందు జరిగింది.

విజయవాడ పబ్లిక్ ఇంగ్లీషు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ కోడాలి దామోదరయ్య అధ్యక్షత వహించారు. ప్రగతి నికేతన్ స్థాపకులు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ స్వాగతం పలికి వార్షిక నివేదిక సమర్పించారు.

శ్రీయుతులు సోమపరపు సుబ్బారావు, ఎస్. వి. రామారావు, డా. పి. గోకుల్‌చంద్ ప్రసంగించారు. శ్రీ ఎస్. వి. రామారావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ ఆదేగుల బృహస్పతి రావు వందన సమర్పణ చేశారు.

పెదతుమ్మిడి పాఠశాల

బందరు, ఏప్రిల్ 17 : శైక్షలూరు తాలూకా పెదతుమ్మిడి పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం, గ్రామ సర్పంచ్ శ్రీ బి. రాములు జండా ప్రతిష్ఠాపనతో ప్రారంభింపబడినది.

ఇటీవల జరిగిన యీ ఉత్సవ సభకు జిల్లా పరిషత్ ఉపకార్యదర్శి శ్రీ కె. సూర్యనారాయణరావు అధ్యక్షత వహించగా, బందరు నోబుల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ సి. హెచ్. లింగుమాధవరావు ప్రారంభోత్సవం జరిపారు. కృష్ణాజిల్లా టీచర్సు గిల్డు కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు, బంటుమిల్లి హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. సీతారామయ్య, పరిషత్ కామన్ ఎగ్జామినేషన్ కార్యదర్శి శ్రీ వి. విష్ణువర్ధనరావు ప్రసంగించారు. శ్రీ విష్ణువర్ధనరావు బహుమతులు పంచారు.

శ్రీ డి. గోపాలకృష్ణయ్య (ప్రధానోపాధ్యాయులు), వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవం

గుంటూరు, ఏప్రిల్ 22 : స్థానిక(ఫ్రెండ్స్) రిక్రియేషన్‌క్లబ్ 12 వ వార్షికోత్సవములు ఈ, ఆదివారములు జరిగినవి. శనివారంజరిగిన సభకు ఇన్‌కమ్‌టాక్స్ అసిస్టెంట్ కమీషనర్ శ్రీ ఎ. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావు స్వాగతంచెప్పారు.

పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు క్లబ్‌గుర్తింపు ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీ హనుమంతనాయుడు సభను ప్రారంభిస్తూ మూసీయాల పేర్లతో ఇటీవల స్థాపింపబడిన కొన్నిక్లబ్‌లలో భారీఎత్తున జూదంసాగుతున్నందున పోలీసులు దాడులుజరిపారని, (ఫ్రెండ్స్) రిక్రియేషన్ క్లబ్ వారుయువకులలో సాహిత్య,వైజ్ఞానికఅభిరుచులను పెంపొందించడానికి కృషి చేయడం ముదావహమని అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటహనుమంతరావు సామాజిక జీవనంలో క్లబ్‌లపాత్రను వివరించారు. కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

విస్తృతదయం జరిగిన కవితాసదస్సుకు శ్రీ టి. కుటుంబరావు అధ్యక్షత వహించారు. డాక్టర్ ప్రసిరాయకులపతి, డాక్టర్ అమరేంద్ర, శ్రీ కొల్లా శ్రీకృష్ణారావు గారలు ప్రసంగించారు.

కాకినాడ సారస్వత సంఘం

కాకినాడ, ఏప్రిల్ 23: కాకినాడ లిటరరీ అసోసియేషన్ (రిజిస్టర్డు) 91వ వార్షికోత్సవము నిన్నటిరోజున శ్రీ సరిపెల్ల సోమేశ్వరరావు అధ్యక్షతక్రింద జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. నాగేశ్వరరావు, శ్రీ చావలి రెడ్డి దీక్షితులు యీ క్లబ్ పురోభివృద్ధిని గురించి ప్రసంగించిరి. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టబడెను. సహాయ కార్యదర్శి శ్రీంక సూర్యనారాయణరావు వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం సమావేశం

విజయవాడ, ఏప్రిల్ 20 : విజయవాడలోని శ్రీ సర్వోత్తమ భవనమున ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణ సమితివారు ఈ నెల 5వ సంఘాధ్యక్షులు శ్రీ కోదాటి నారాయణరావు అధ్యక్షతను సమావేశమైనారు.

కార్యనిర్వహణ సమితిలోని ఖాళీలకు దిగువ వారిని సభ్యులుగా ఎన్నుకున్నారు. :

శ్రీ టి.వి. రమణయ్య, (హైదరాబాద్) శ్రీ జి. వెంకటసుబ్బయ్య, (కడప), శ్రీ సుంకర కోటేశ్వరరావు, (వాల్తేరు.)

శ్రీయుతులు యండమూరి సత్యనారాయణరావు, వాసిరెడ్డి వెంకటసుబ్బయ్య, శ్రీమతి అయ్యదేవర బాలత్రిపుర సుందరమ్మగార్ల మరణమునకు సంతాపమును ప్రకటించి వారి ఆత్మ[illegible]న కోరినయున్నారు.

కరువుభత్యం పెంపకం సమస్య

రాష్ట్ర ఉపాధ్యాయ సమాఖ్య కార్యదర్శి వివరణ

విజయనగరం, ఏప్రిల్ 24 : నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను ప్రభుత్వం అదుపు చేయగలిగితే ఉపాధ్యాయులు కరువు భత్యం పెంచాలని కోరరని, ఆ ధరలను ప్రభుత్వం నిరోధించలేకపోతే, జీవనవ్యయ సూచికి అనుగుణంగా ప్రభుత్వం తమకు కరువుభత్యం ఇవ్వాలని వారు కోరుతారనీ, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయసమాఖ్య కార్యదర్శి శ్రీ సింగరాజు రామకృష్ణయ్య 22వ తేదీన భక్కడ ఉపాధ్యాయుల సమావేశంలో ప్రకటించారు అన్నారు.

కొందరు ఉపాధ్యాయులను తీసివేసి, ఆ విధంగా ఆదాలయ్యే డబ్బుతో మిగతా ఉపాధ్యాయుల కరువుభత్యం పెంచాలని ప్రభుత్వం సంకల్పించడంపట్ల శ్రీ రామకృష్ణయ్య విచారవ్యక్తంచేశారు. ప్రభుత్వం వివిధ శాఖలలో జరుగుతున్న దుబారాఖర్చులను తగ్గించుకుని ఆర్థికపరిస్థితిని మెరుగుపరచుకోవాలన్నారు.

ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పులవల్ల గలిగే ప్రయోజనాన్ని. రిటైర్మెంటు నోటీసులు అందజేయబడిన 60ఏళ్లలోపు వయస్సుగలఉపాధ్యాయులందరికీ సమకూర్చేందుకు తమ సమాఖ్య హైకోర్టులో ఒక రిట్ దరఖాస్తు రాలు చేయవచ్చునని శ్రీ రామకృష్ణయ్య సూచించారు. ఉపాధ్యాయులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సాధక బాధకాల నివారణకై సంయుక్త కార్యాచరణమండలి ఈ ఏడు జరిగి— ఆగస్టు మాసాలలో మరొక ఉద్యమాన్ని ప్రారంభించవచ్చునికూడా ఆయన సూచనప్రాయంగా తెలిపారు.

స్త్రీల జైలులో శిశు సంరక్షణ

రాజమండ్రి, ఏప్రిల్ 23—దేశమంతా నిర్వహించబడుతూ వున్న, నేర నిరోధక జాతీయ సప్తాహం సందర్భంలో రాజమండ్రి సెంట్రలు జైలులోని, మహిళా నేరస్తుల జైలు విభాగంలో, నేరస్తురాండ్ర బిడ్డల సంరక్షణకుగాను 'క్రెచ్' ఉయ్యాలల సౌకర్యానికి, నిన్న సాయంత్రం, తూర్పు గోదావరి జిల్లా జడ్జి శ్రీ రాంలాల్ కిషన్ ప్రారంభోత్సవం జరిపారు. జైలు సూపరింటెండెంటు శ్రీ జె. ఎస్. కృష్ణజీరావు స్వాగత మిచ్చారు. శ్రీమతి కోదూరి రీలావతిదేవి, సర్వశ్రీ డాక్టర్ గోపినాథ్, అవసరాల రామారావు, అడ్వొకేటు ఆర్మ, భానుమూర్తి ప్రభృతులు నేరం చేసిం దెవరూ? నేరస్తులకి శిక్షణంతకిడింది అనే దానికి ప్రాధాన్య మివ్వక సమాజంలో సర్వ ప్రజలూ సంతృప్తితో సుఖజీవనము చేయుట కనువుగా, నేరము అనేది జరుగకుండా నిరోధించుటలో సర్వ ప్రజలూ నియమబద్ధంగా దీక్షతో కృషిచేస్తే, నేరము జరుగకుండా నిరోధించటం మానవాతీతమైనదిగాదన్నారు. పురుషుల జైలు విభాగంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. (స్వ.వి.)

ఉత్తమ మహిళామండలి

తెనాలి, ఏప్రిల్ 25: తెనాలిపురపాలక సంఘంవారు న్యాయశాఖామంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డికి నిన్న పౌరసన్మానం చేశారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ బండ్ల పుల్లయ్య అధ్యక్షత వహించారు. మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు కూడా మంత్రి వెంట ఉన్నారు. కార్యదర్శి శ్రీ బేగ్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

మంత్రి నారాయణరెడ్డికి తెనాలిలో పౌర సన్మానం

తెనాలి, ఏప్రిల్ 25: తెనాలిపురపాలక సంఘంవారు న్యాయశాఖామంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డికి నిన్న పౌరసన్మానం చేశారు. పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ బండ్ల పుల్లయ్య అధ్యక్షత వహించారు. మంత్రికి స్వాగతపత్రం సమర్పించారు. మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు కూడా మంత్రి వెంట ఉన్నారు. కార్యదర్శి శ్రీ బేగ్ వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

దినఫలం

మాతనవ్యవహారాలకు: ఏప్రిల్ 29 సోమవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. 30 మంగళవారం—మంచిది.

ప్రయాణాలకు: ఏప్రిల్ 29 సోమవారం తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (స్థిర యోగం సామాన్యం) 30 మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం సామాన్యం (హర్షయోగం మంచిది.)

(కర్తవ్యములు, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: ఏప్రిల్ 29—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో ఆదాయ వ్యయాలు రెండూకూడా పెరుగుతాయి. ఇది వరకు మీ యెడల ముభావంగా ఉన్నవారుకూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవ ప్రాభల్యాలు బాగా ఉంటాయి. స్త్రీరాష్ట్ర వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సంతానానికి అనారోగ్యం చేస్తుంది. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

29_4_1968 సోమవారం

శక సం. 1890 వైశాఖ మాసం 9

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి యేదోక విధంగా డబ్బు చేతికి వస్తుంది. కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. భరణినక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

వృషభం

ఇది వరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగు తుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

ఇంతవరకు అనుకూలంగా ఉన్న వ్యవహారాల్లోనే చికాకులు యేర్పడతాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదంవుంది. అధిక వ్యయం జరుగు తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ఆర్ద్రానక్షత్ర జాతకుల మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

ఆదాయం మాట యెలాఉన్నా, అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాభల్యాలు బాగా ఉంటాయి. స్త్రీరాష్ట్ర వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధువులకు సహ

ప్రాథమిక పరీక్షా ఫలితాలు

మద్రాసు, ఏప్రిల్ 26: 1968 ఫిబ్రవరిలో దక్షిణ భాషల హిందీప్రచార సభవారు నిర్వహించిన ప్రాథమిక హిందీ పరీక్షా ఫలితాలు క్రింద ఇవ్వబడ్డాయి.

మొదటి తరగతి: 16 27 నుంచి 33 56 77 81 82 85 110 34 39 42 44 45 46 48 49 50 62 68 70 72 73 75 76 81 210 19 30 40 43 47 65 66 67 74 75 76 85 97 301 10 11 13 15 31 33 44 64 74 93 నుంచి 96 98 408 10 25 44 55 66 నుంచి 69 72 73 79 82 94 97 500 01 09 26 52 55 57 59 61 62 93 614 19 22 25 28 30 33 37 43 44 46 52 72 79 766 82 805 07 13 15 నుంచి 18 21 24 30 32 33 49 71 76 921 28 38 41 77 83 89 96 1032 51 70 88 89 90 99 101 11 17 నుంచి 21 27 34 37 38 40 55 73 74 79 నుంచి 82 85 నుంచి 89 213 52 88 93 94 95 97 301 27 29 30 36 51 75 416 56 67 69 78 84 88 89 94 502 09 11 12 22 23 54 67 69 76 82 86 91 94 605 08 09 10 13 17 31 35 46 48 51 58 61 63 66 71 77 78 81 701 06 07 09 25 38 43 44 45 47 49 53 54 56 57 58 61 66 72 75 78 91 806 38 57 89 90 92 902 03 07 11 13

2001 30 50 60 64 67 69 71 86 90 91 92 99 103 06 08 38 40 నుంచి 44 49 51 55 60 62 63 267 71 72 75 310 14 15 19 27 31 32 33 45 56 60 66 నుంచి 71 408 15 37 44 78 86 87 89 92 506 09 13 27 30 35 37 39 40 55 79 83 86 90 93 614 15 26 36 49 50 51 72 73 86 702 10 21 26 34 43 46 48 49 58 60 63 80 823 24 31 33 34 45 52 65 67 68 75 79 80 81 84 901 02 03 05 07 08 12 20 21 61 63 నుంచి 66 68 69

3095 99 100 01 04 05 07 09 12 13 14 16 17 19 నుంచి 23 24 27 28 30 34 35 37 40 41 46 55 56 78 79 81 నుంచి 87 92 95 నుంచి 98 201 02 05 10 12 13 15 17 18 19 23 24 27 41 50 నుంచి 53 62 63 65 79 80 85 335 39 42 47 50 66 70 76 77 79 80 83 86 90 92 96 426 నుంచి 29 43 45 46 47 56 59 65 68 71 75 77 87 89 90 91 93 95 522 25 46 66 68 73 74 77 79 81 82 84 85 90 603 04 08 09 11 17 42 61 65 66 72 79 88 713 14 38 50 62 67 68 89 803 04 54 71 72 83 నుంచి 86 88 92 902 04 05 06 61 62 65 66 69 నుంచి 72 74 76 77 80 84 86

4085 103 06 21 40 58 71 72 78 81 90 201 05 33 46 437 38 40 41 42 49 50 51 55 56 62 64 67 89 501 09 28 31 32 33 38 40 46 47 48 51 53 57 60 62 64 69 85 86 87 89 నుంచి 93 98 602 08 11 15 17 18 20 38 48 49 55 56 58 60 62 64 77 80 నుంచి 83 91 92 99 705 10 15 17 34 42 43 44 51 52 53 60 62 73 89 811 15 20 21 25 31 32 33 35 36 37 41 43 44 45 47 48 52 55 57 58 903 21 27 29 30 31 34 78 82 87 94 95 99

5001 11 15 17 22 27 28 33 40 41 54 57 నుంచి 61 74 75 78 96 99 నుంచి 102 07 నుంచి 10 12 19 68 69 73 85 211 13 22 41 42 51 63 75 92 99 300 95 417 19 28 29 31 33 37 40 42 44 46 51 52 66 68 70 79 80 84 91 94 505 06 11 38 నుంచి 41 45 69 81 82 84 97 601 03 11 12 13 17 19 27 28 30 31 33 34 41 43 45 నుంచి 49 51 54 73 76 81 83 85 86 90 96 701 03 41 43 45 47 52 56 నుంచి 59 65 67 69 80 92 803 05 07 17 నుంచి 21 25 29 33 38 42 నుంచి 45 47 48 50 52 54 56 70 78 81 85 86 87 90 నుంచి 900 10 12 15 52 56 58 60 66 నుంచి 69 72 86 88 94 95

6001 09 12 19 22 26 నుంచి 29 32 45 46 94 96 106 10 15 71 204 21 36 38 48 53 54 58 67 70 72 75 90 93 96 23 41 43 69 74 426 81 99 12 17 18 20 నుంచి 25 28 29 47 50 55 611.

మొదటి తరగతి: 1 నుంచి 4 8 11 13 15 18 22 35 41 42 44 46 47 50 55 63 75 76 80 83 84 94 96

103 07 08 09 11 12 13 16 17 18 23 26 27 28 31 32 35 38 40 43 52 53 54 57 61 63 64 66 78 79 80 85 93 96 97 98

200 నుంచి 05 08 11 13 15 17 18 20 21 29 42 48 49 51 52 53 56 60 61 63 68 73 77 78 81 82 83 86 87 90 94

300 02 04 నుంచి 08 14 16 నుంచి 19 22 24 నుంచి 27 30 34 40 46 49 60 61 63 65 67 75 నుంచి 79 82 83 85 99

400 నుంచి 06 11 నుంచి 16 18 20 నుంచి 23 26 27 29 31 33 34 36 40 47 48 49 53 54 56 నుంచి 65 70 71 74 నుంచి 77 80 93 95 99

506 11 14 17 18 19 21 22 25 27 29 33 35 39 40 42 49 50 51 53 54 56 58 64 65 66 68 69 71 73 నుంచి 92 94 95 97 600 నుంచి 13 15 17 18 20 21 23 24 27 29 31 34 35 36 39 40 41 45 49 50 53 54 58 59 60 63 66 67 75 84

702 03 07 09 10 13 15 17 19 21 23 24 29 32 37 38 40 41 43 44 47 48 51 53 54 55 58 59 60 62 64 69 70 72 నుంచి 81 83 84 87 90 93 95 నుంచి 98

801 02 04 08 నుంచి 11 20 31 34 35 36 38 39 40 42 43 44 46 47 48 50 51 55 56 57 66 67 68 72 75 78 79 80 83 85 86 87 89 92 నుంచి 98.

900 03 08 10 12 15 నుంచి 19 23 24 29 30 32 34 36 37 40 42 44 46 47 55 59 60 64 66 68 69 70 75 76 78 79 80 84 87 91 నుంచి 94 99

1001 02 06 08 14 16 18 26 27 30 31 33 35 37 38 41 42 44 నుంచి 48 50 60 61 65 68 69 71 75 79 81 82 86 87 92 94 104 13 16 22 24 25 31 41 46 53 61 62 64 65 71 83 84 97 98 99 200 02 10 14 20 21 25 28 29 31 32 34 35 37 39 42 44 45 46 48 50 51 53 నుంచి 56 68 78 80 90 91 99 300 04 05 07 నుంచి 11 13 15 23 24 31 32 40 42 45 46 47 55 62 64 77 79 80 84 85 97 98 400 02 03 05 07 08 11 నుంచి 14 18 41 43 46 నుంచి 49 51 52 53 64 66 68 70 71 79 82 83 87 93 97 98 501 06 07 08 16 17 19 20 21 25 26 28 29 30 33 37 38 48 51 55 56 61 62 63 72 నుంచి 75 79 80 81 83 87 90 600 02 03 06 07 12 14 15 16 18 నుంచి 21 26 నుంచి 29 32 33 34 36 నుంచి 40 42 నుంచి 45 50 53 56 57 64 67 నుంచి 70 72 73 75 76 79 80 82 83 96 నుంచి 99 700 08 10 11 19 20 27 28 31 34 35 42 46 48 50 52 55 59 60 62 63 65 67 నుంచి 71 73 74 76 77 79 83 87 93 95 98 800 02 03 05 07 08 12 నుంచి 15 17 18 19 21 23 24 25 27 28 30 31 32 34 36 37 39 42 43 45 46 47 50 55 75 76 78 81 82 85 91 93 95 నుంచి 98 900 04 05 08 09 10 12 14 16 17 49 55 56 58 59 60 64 66 76 79 81 83 85 86 88 89 93 94 96 97 98

2000 02 04 07 11 17 18 20 22 25 నుంచి 29 32 34 35 43 44 46 48 51 నుంచి 59 62 63 70 72 నుంచి 75 77 నుంచి 85 87 88 93 నుంచి 98 100 01 05 07 11 నుంచి 15 18 నుంచి 21 24 25 28 నుంచి 31 33 35 37 39 46 48 54 57 58 74 75 76 82 87 89 91 92 94 95 99 201 04 నుంచి 07 11 15 16 20 34 35 36 39 40 41 45 46 48 52 56 60 63 65 66 70 73 89 92 93 94 97 301 02 03 05 06 08 09 11 12 17 21 22 25 26 29 35 36 37 39 40 43 నుంచి 46 48 49 52 57 63 64 65 72 75 77 81 నుం 88 90 91 92 94 98 410 13 19 20 24 25 29 31 నుంచి 36 38 45 46 49 50 51 53 54 61 62 64 నుంచి 67 69 70 71 73 నుంచి 77 81 నుంచి 85 88 90 91 93 నుంచి 98 501 నుంచి 04 07 10 11 21 24 28 29 31 33 36 42 43 44 47 48 50 51 56 57 58 60 65 నుంచి 68 70 నుంచి 73 81 84 87 88 89 91 92 94 96 99 600 నుంచి 07 10 12 18 21 నుంచి 25 28 29 30 32 నుంచి 35 37 38 40 నుంచి 44 47 48 52 53 56 60 61 63 64 66 75 80 84 87 88 90 91 93 94 98 99 704 06 07 09 14 15 17 20 25 27 33 35 37 39 41 42 44 45 50 55 56 62 64 67 69 71 75 78 79 81 83 86 89 91 98 99 800

(మిగతా 6వ పేజీలో)

కుమారి రమాదేవి (ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అంతరంగిక కార్యదర్శి కుమార్తె) ఈ నెల 22న హైదరాబాదు రవీంద్ర భారతిలో ప్రత్యేకంగా భామాకలాపనృత్య ప్రదర్శనం ఇచ్చినప్పుడు తీసిన ఈఫోటోలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీవతి రాధమ్మ బ్రహ్మానంద, కరెడ్డి, మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి, శ్రీ బి. ఎల్. నరసింహులు (రమాదేవి జనకులు నటరాజ రామకృష్ణ ప్రభృతులను న డవచ్చు.

నృత్యభంగిమలో కుమారి రమాదేవి

భామాకలాపం నృత్యప్రదర్శన

కుమారి రమాదేవి నైపుణ్యం: ముఖ్యమంత్రి ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 27: రవీంద్ర భారతిలో సోమవారం రాత్రి కుమారి బి. పి. రమాదేవి, మామ నృత్య అభినయాలతో కూడిన "భామాకలాపం" నృత్య ప్రదర్శన చేసి పలువురి చేత సాధువాదాలు పొందినట్లు వెల్లడైంది.

ముఖ్యమంత్రి అంతరంగిక కార్యదర్శి శ్రీ కె. జనార్దనారావు కుమార్తె, కుమారి రమాదేవి, కూచిపూడి, దేశీయ నృత్య రీతులలో సంపూర్ణ ప్రతిభ గల గత 6 సంవత్సరాలుగా ప్రభుత్వం అవార్డులను సాధిస్తూ ఆంధ్రప్రదేశంలో నృత్య కళకు సేవ చేస్తున్న నటరాజ రామకృష్ణ శిష్యురాలు కుమారి రమాదేవి.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆయన సతీమణి శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి, మంత్రులు, అధికార అనధికారులయిన పలువురు కళాప్రియులు యీ నృత్య ప్రదర్శనను తిలకించారు.

ఈ కలాపము మామూలుగా ప్రదర్శింపబడునూ వుండే ప్రాచీన కలాపము గాదు. యోగి నిద్దేంద్రుని రచన ఆధారంగా తీసుకొని కూచిపూడి, నుండపేట, పిఠాపురం, మారంపల్లి, నెల్లిమర్ల, నరసింహపల్లిలకు చెందిన ప్రముఖ నర్తకులు ప్రమాణబద్ధం చేసిన వివిధములయిన దరువులను అన్నిటిని కూర్చి శ్రీ రామకృష్ణ సర్వాలంకార శోభితంగా ప్రాచీన రీతులను విడనాడకుండా యీ నాటి రీతులకు సరిపడునట్లుగా, యీ "భామాకలాపము" రూపొందించారు. ఈ కలాపంలో ఆంధ్రలోని భాగవత కళాస్వరూపము ప్రతిబింబిస్తున్నది.

కుమారి రమాదేవి, యీ కలాపమును రెండు గంటలసేపు రసభావానుసరుచక్కగాఅభినయిస్తూ ప్రదర్శించారు.

నటరాజ రామకృష్ణ దర్శకత్వంలో యీ ప్రదర్శన జరిగింది. శ్రీమతి డి. రామలక్ష్మి సంగీతం సమకూర్చారు. ముఖ్యమంత్రి యీ సందర్భంలో మాట్లాడుతూ, కుమారి రమాదేవికి మంచి భవిష్యత్తు వున్నదనే అభిప్రాయాన్ని తమకు కలిగిందని చెప్పారు.

ఆయన శ్రీ రామకృష్ణకు శాలువ కప్పి సమర్పించారు. ఈ సందర్భంలో సహకారమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి కూడా కుమారి రమాదేవికి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ మాట్లాడారు. ఈసందర్భంలోనే నటరాజ రామకృష్ణ రాసి రచించిన ఒక గ్రంథాన్ని ముఖ్యమంత్రి దంపతులకు సమర్పించారు.

—:o:—

గోటు వాయిద్య కచ్చేరి

విజయవాడ, ఏప్రిల్ 27: శ్రీ విజయదుర్గా సంగీత విద్యాలయ, విజయవాడ ఆధ్వర్యంలో శ్రీ సర్రా గోపాల కృష్ణయ్య భవనంలో యీ రోజు పాయంకాలం గోటు వాయిద్య కచ్చేరీ జరిగింది. శ్రీ అల్లం కోటేశ్వరరావు గోటు వాయించారు. శ్రీ క్రొవ్విడి సీతారాం మృదంగం వాయించారు.

పలువురు రసికులు, సంగీత విద్వాంసులు యీ కచ్చేరికి హాజరై ఆనందించారు.

గోటు వాయించే విద్వాంసులే ప్రస్తుతం అరుదుగా ఉన్నారు.

పిన్న వయస్కులైన శ్రీ కోటేశ్వరరావు కష్టపడి సాధన చేసిన ఫలితంగా గోటుమీద సాధికారంగా వాయించారు. శ్రీ సీతారాం ఈ వాయిద్యానికి అనువుగా, సమర్థవంతంగా వాయించారు. శంకరాభరణం రాగ ఆలాపన తానం రసికుల నెంతో ఆనంద పరిచాయి.

నగరాలలో భూగర్భ రైల్వేల నిర్మాణం

రైల్వేశాఖ శ్రద్ధవహించాలని పార్లమెంటు సంప్రతింపుల సంఘం సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: బొంబాయి, మద్రాసు, కలకత్తా వంటి పెద్దనగరాలలో భూగర్భ రైలుమార్గాల నిర్మాణానికి రైల్వే శాఖ తనదృష్టిని కేంద్రీకరించాలని రైల్వే మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సలహా సంప్రతింపులసంఘ సభ్యులు నేడు సూచించినట్లు తెలుస్తున్నది.

రైల్వేశాఖ సహాయమంత్రి శ్రీ పరిమళ ఘోష్ అధ్యక్షతన జరిగిన సంప్రతింపులసంఘ సమావేశంలో సభ్యులు ప్రసంగిస్తూ, పెద్ద నగరాలలో పెచ్చుమీరుతున్న ప్రయాణికుల సంఖ్యకు యిబ్బంది లేకుండా రమార్గమని సభ్యులు పేర్కొన్నారు.

భూగర్భ రైలుమార్గాల పథకాల అమలును జాగుచేసినట్లయితే ఖర్చు పెరగటమేకాకుండా దీనికి అవసరమైన భూమిగూడా దొరకటం కష్టం కాగలదని సభ్యులు హెచ్చరించారట.

బొంబాయినుండి నాగపూరుమీదుగా, కలకత్తాకు మరికొన్ని రైళ్ళు వేయాలని కొంతమంది సభ్యులు సూచించారట.

జగదీపురి—భుసావల్ సెక్షన్‌లో విద్యుత్ రైళ్ళు ప్రారంభం కాగానే బొంబాయి- ఢిల్లీ మధ్య రవాణా సౌకర్యం పెరుగుతుందని తమ సమావేశంలో రైల్వే సహాయమంత్రి పేర్కొన్నారట.

నేటి సమావేశంలో రైల్వేబోర్డు అధ్యక్షుడు మధ్యరైల్వే జనరల్ మేనేజరుగూడా పాల్గొన్నారు.

—:o:—

అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందం

సత్వరంగా ఆమోదించాలని సమితి రాజకీయసంఘంలో అమెరికా, వ్యాఖ్యానం

విజ్ఞప్తి

విశ్వరాజ్యసమితి, ఏప్రిల్ 27:

అణ్వస్త్రవ్యాప్తిని నిరోధించే ఒప్పందాన్ని ఆమోదించవలసిందిగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలన్నిటికీ అమెరికా, సోవియెట్ యూనియన్‌లు నిన్న విజ్ఞప్తిచేసినవి.

అటువంటి ఒప్పందాన్ని ఆమోదించి, సంతకం చేయడం అత్యవసరమని ఈ రెండు అగ్రరాజ్యాల ప్రతినిధులు పేర్కొన్నారు.

అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ సమితి సర్వప్రతినిధి సభ ప్రధాన రాజకీయ సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఈ ఒప్పందం కనక ఇప్పుడు ఆమోదించబడనిచో ఈ లక్ష్యం ఇప్పట్లో నెరవేరడం సాధ్యం కాదని అన్నారు.

సోవియట్ ప్రతినిధి శ్రీ వాసీలీ జెనెన్ జోవ్ మాట్లాడుతూ పెక్కు దేశాలు అణ్వస్త్రాలు తయారుచేయగల దశకు చేరుకున్నప్పుడు, అటువంటి దేనిని ఇప్పుడు అటు పైన పెట్టనిదో అణ్వస్త్రవ్యాప్తి నిరోధం సత్వరంగా అని అన్నారు.

అణ్వస్త్రాలు దేని దేశాలు వెలువిచ్చిన సంతోషాలను నివృత్తి చేస్తూకూడా ఉభయ దేశాల ప్రతినిధులు ప్రకటనలు చేశారు.

ఈ ఒప్పందాన్ని గత నెలలో అమెరికా, రష్యాలు సంయుక్తంగా జెనీవా నిరాయుధీకరణ సంఘానికి సమర్పించినవి. ఈ ఒప్పందం కనుక అంగీకరింపబడినట్లయితే నిరాయుధీకరణ విషయంలో సంప్రతింపులు కొనసాగించగలమని ఉభయదేశాలుకూడా నేడు హామీ ఇచ్చినవి.

ఈ ఒప్పందంపై సంతకాలు చేసిన అణ్వస్త్ర దేశాలు అణ్వస్త్రరహిత దేశాలతో అణుసిద్ధాన్ని పంచుకొనవలసిన బాధ్యత కలదని ఉభయదేశాల ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఒప్పందంవల్ల అన్ని దేశాల భద్రత పటిష్టం కాగలదనికూడా వారన్నారు.

రెండు అగ్రరాజ్యాల మధ్య రాజీ ఒప్పందం నిరాయుధీకరణ రంగంలో ప్రధానమైన మైలురాయి కాగలదని, సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా విభేదాలు పరిష్కారమై, ఒప్పందంపై త్వరలో సంతకాలు చేయబడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఈ ఒప్పందంపై జరిగే సుదీర్ఘమైన చర్చలో, దీనికి ప్రధానంగా అభ్యంతరం చెబుతున్న భారత్, బ్రెజిల్, రుమేనియాలు తమ అభిప్రాయాలను తెలియజేస్తాయి. అమెరికా, రష్యాలు ఈవరకే ప్రయోజనంగా ఈ ముసాయిదా ఒప్పందాన్ని అన్ని దేశాలకు పంపి, దానిని ఆమోదించి, ధృవపరచవలసిందిగా విజ్ఞప్తి చేసినవి.

గవద బిళ్ళల వ్యాధి నిరోధానికి కొత్త టీకా మందు

వాషింగ్‌టన్, ఏప్రిల్ 27: గవదబిళ్ళల వ్యాధి పసిపిల్లలకు అంతగా పాలి కల్గించదు. కాని, పెద్దవాళ్ళకు వచ్చినట్లయితే పురుషులలో పుంసత్వాన్ని తగ్గించగలదు.

ఈ వ్యాధికి బాగా పనిచేసేటటువంటి కొత్త టీకా మందు అమ్మకానికి ఇప్పుడు అమెరికా ప్రభుత్వం లైసెన్సు ఇచ్చింది. ఈ కొత్త టీకా మందు మెర్క్, షార్ప్, డోమే. (వెస్ట్ పాయింట్, పెన్సిల్వేనియా) అనుపదార్థంతో అయిదు సంవత్సరాల పరిశోధన ఫలితంగా రూపొందించింది.

ఒక్కసారి ఈ టీకా మందు ఇచ్చినట్టయితే, కనీసం ఒక సంవత్సరం ఈ వ్యాధి రాదు. జీవితాంతంవరకు కూడా రాకుండా చేయవచ్చు. తరుణవయస్సు వస్తున్న పిల్లలకు, తరుణ వయస్కులకు, పెద్దవాళ్లకు ఈ మందు ఇవ్వవచ్చు. పసి పిల్లలకు ఇవ్వరాదు.

జనాభాలో 80 శాతం మందికి దాకా తరుణ వయస్సుకు ముందే ఈ వ్యాధి వస్తుంది. అలా వస్తే మళ్ళీ ఈ జబ్బురాదు. పిల్లలకు వస్తే గవదలు బిళ్ళలు కడతాయి. శాశ్వత ప్రమాదంలేదు. తరుణవయస్కులకు ఇదివస్తే పుంసత్వం దెబ్బతింటుంది.

లాసాలో తీవ్ర పోరాటం

అనేకమంది చైనీయుల మృతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: లాసాలో రెండు ప్రముఖవర్గాలమధ్య జరిగిన పోరులో అనేకమంది చైనీయులు పాలుపోయినట్లు ధర్మశాల లోని దలైలామా ప్రధాన కార్యాలయం జారీ చేసిన పత్రంలో పేర్కొన్నారు.

లాసాలో జరిగిన పోరులో చైనీయుల రెండువర్గాలు పరస్పరం తేలిబాంబులు, ఆటోమేటిక్ తుపాకులు ఉపయోగించినట్లు తెలుస్తున్నది. ఈ పోరాటం సమిష్టి మిత్రమండలికి, విప్లవవర్గానికి మధ్య జరిగింది. లాసా విప్లవవర్గం అదీనంలో వున్నట్లు తెలుస్తున్నది.

ఈ సంవత్సరం జనవరిలో ఈ వర్గ పోరాటం ప్రారంభమైనట్లు వార్తలు అందుతున్నాయి. దాట్టీలో ప్రారంభమైన కొట్లాటలో ఇరువర్గాలలోను పలువురు మరణించారట. చైనీయులచే పోర్టరులుగా మార్చబడిన ఇద్దరు బవుద్ధ భిక్షువులు కాల్చివేయబడినట్లు తెలుస్తున్నది.

సమైక్య మిత్రమండలి సైన్యాన్ని బలపరుస్తున్నదట. విప్లవమండలిని రవాణా కార్మికులు బలపరుస్తున్నారట.

కచ్ పద్దపట్టుఒడిన పాకిస్తాన్ బోట్లు విడుదలకు నిర్ణయం

పాక్ ప్రభుత్వానికి భారత్ వర్తమానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27

ఇటీవలి కచ్ సమీపంలో భారతీయ జలలలో పట్టుబడిన 30 పడవలలో 28 పడవలను విడుదల చేస్తున్నట్టు పాకిస్తాన్‌కు భారతప్రభుత్వం తెలియజేసింది.

ఇక్కడ పాకిస్తాన్ హైకమీషన్ కార్యాలయంలో తమ్మోద్యోగిని నేడు నిర్దేశాంగ కార్యాలయానికి పిలిపించి, ఈ పడవలను పంపివేయడానికి తమ ప్రభుత్వం ఏర్పాట్లు చేయగలదని తెలియ చేయడం జరిగింది.

ఈ పడవలను స్వాధీనం చేసుకున్నప్పుడు నిర్బంధించబడిన 353 మంది పాకిస్తానీయులు వారి శిక్ష పూర్తి అయిన తర్వాత పాకిస్తాన్‌కు పంపి వేయడం జరిగింది. ఇంకా నిర్బంధంలో ఉన్న మరి 85 మందిని త్వరలో విచారణ జరుగుతుంది.

భారత్‌పై పాకిస్తాన్ దుష్ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: కచ్ సమీపంలో భారత్ సరిహద్దులలో ప్రవేశించిన దరిమిలా స్వాధీనం చేసుకున్న పాకిస్తాన్ పడవలను భారత్ తమకు స్వాధీనం చేయాలని కరాచీ కోరినట్లు, పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

200 మందికిపైగా పాకిస్తానీ జెన్నవారు సరిహద్దులు పుల్లంఘించి పట్టుబడి భారత్‌నే నివారించబడి— శిక్షలు పొంది పూర్తి చేసుకున్న తర్వాత పాకిస్తాన్‌కు అప్పగించబడ్డారు. అయితే పాక్ రేడియోమాత్రం భారత్ ఎన్ని సరసన సత్రాలు పంపినా సమాధానాలు పంపలేదని, పడవలను స్వాధీనం చేయడం లేదని ప్రచారం చేస్తున్నదని.ఇస్లామాబాద్‌లో ఒక విదేశాంగశాఖ ప్రతినిధి భారత్ కొంత మంది జెన్నవారిని సరిహద్దులు ఉల్లంఘించకుండానే అరెస్టు చేశారని ఆరోపించారు.

భారత్‌చే అణ్వస్త్రాల తయారీ

పాక్ దుష్ప్రచారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 27: భారతదేశం అణ్వస్త్రాల నిర్మాణం ప్రయత్నం కొనసాగిస్తున్నట్లు, పాకిస్తాన్ తిరిగి ప్రచారం ప్రారంభించింది.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపై సంతకం చేయరాదని భారత మంత్రివర్గం చేసిన నిర్ణయం పలన తన దుష్ప్రచారానికి ఈసారి పాకిస్తాన్‌కు మరొక అవకాశం దొరికింది.

ఈ నెల 23వ తేదీన పాకిస్తాన్ రేడియో ఒక వ్యాఖ్యానంచేస్తూ, అణ్వస్త్రం తయారు చేయటం పూర్తికాగానే భారతదేశం శాంతి గురించి, అహింస గురించి మాట్లాడటం మానివేస్తుంది అని పేర్కొన్నది.

భారతదేశంతోసహా అణ్వస్త్రరహిత రాజ్యాలకు ఒప్పందంలో హామీలు గలదని హాస్కోలో అధికారప్రతినిధి చేసిన వ్యాఖ్యానాన్ని పాకిస్తాన్ రేడియో ప్రస్తావించి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం తయారీలో భాగస్వామి అయిన ఒక అగ్ర రాజ్యం ఇచ్చిన స్పష్టమైన హామీనికూడా భారత దేశం త్రోసిపుచ్చటం దుస్సాధ్యం భారత్‌కు గల అణ్వస్త్రాల మోజు పెల్లడి అవుతున్నదని పేర్కొన్నది. (యు.ఎన్.ఐ.)

పాక్‌తో సంబంధాల మెరుగుకు కృషి

మంత్రి భగత్ హామీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 26: భారత్—పాకిస్తాన్ సంబంధాలను మెరుగుపరచుకొనడానికి జరిగే ఏ ప్రయత్నంపట్లనైనా నిరాసక్తి ముఖాన్ని చూపేందుకు భారతదేశం సదా సంసిద్ధంగా ఉంటుందని విదేశీ వ్యవహారశాఖ సహాయ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్, పాకిస్తాన్ విదేశాంగమంత్రిగా నియుక్తులైన శ్రీ అర్షాద్ హుస్సేన్‌కు తెలియజేశారు.

"ఉభయదేశాలమధ్య అపరిష్కృతంగావున్న సమస్యలను పరిష్కరించుకొనడంలో సగం దూరానికైనా ముందుకు రావడానికి మేము ఇష్టపడుతున్నాం. రెండుదేశాల ప్రజలు కోరుకుంటున్నదికూడా ఇదే" అనికూడా శ్రీ భగత్ పాకిస్తాన్ హైకమీషనర్ పదవినుంచి విరమించుకుంటున్న శ్రీ హుస్సేన్ గౌరవార్థం ఏర్పాటు అయిన విందుసందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీ అర్షాద్ హుస్సేన్, శ్రీ భగత్ వ్యక్తం చేసిన భావాలకు అనుబంధంగా ప్రత్యుత్తర మిస్తూ, భారత—పాకిస్తాన్ దేశాలు సద్భావం, అవగాహన ప్రాతిపదికగా తమ సమస్యలను పరిష్కరించుకొనవలసిన సమయం వచ్చింద న్నారు.

సపత్ లోషన్

తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.

SAPAT & CO., BOMBAY 2.

ఏజంట్లు: ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్ బకింగ్‌హాం పేట, విజయవాడ 2.

భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్స్ లిమిటెడ్,

విశాఖపట్నం-4.

(భారత ప్రభుత్వ యాజమాన్యసంస్థ)

టెండరు నోటీసు NO: BHPV / GUEST HOUSE/AD/1968

భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్సు లిమిటెడ్, విశాఖపట్నం వారి మొదటి తరగతి కంట్రాక్టర్లనుండి క్రింద తెలిపిన పనులకు సీల్డు టెండర్లుకోరబడుచున్నవి.

పని పేరు	టెండరు ఎస్టిమేటు విలువ	ఎర్నెస్ట్ పైకము డిపాజిట్	టెండరు పెడ్యూలు ఖరీదు	పూర్తి చేయు కాలము	టెండర్లు అందుకొను ఆఖరు తేది
గెస్ట్ హౌస్—కమ్—క్లబ్ నిర్మాణము.	రు. 6.10 లక్షలు	రు. 15,250	రు. 25	4 నెలలు	1.6.68

ధరావతు పైకము టెండరుతోకూడా లోపంగా, లేదా బాంకు డ్రాఫ్టుగా లేక బ్యాంకర్స్ ఆర్డర్‌గా పంపవలయును. ధరావతు పైకము మరే విధముగా పంపినను అంగీకరించబడదు. టెండరు పొందిన కంట్రాక్టర్లకు టెండరు అంగీకరింపబడిన తర్వాత లేక మూడు నెలలలోగా మాత్రమే యిది వాపసు యివ్వబడును. విజయము పొందిన కంట్రాక్టరులు విషయములో మొత్తము పని పూర్తియగు వరకు కంపెనీవారి సెక్యూరిటీ ఇవ్వవలసిన పని విలువ యొక్క 10% మొత్త మునకు జమకట్టవలెను, పని పూర్తి అగువరకు మరియు బాధ్యత సంపూర్తి కాలంవరకు ఉంచుకొనబడును.

టెండరు పెడ్యూళ్ళు యితరులకు మార్చరాదు. చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్సు లిమిటెడ్, సిట్టయ్యపాలెం, తుంగలం పోస్టు, విశాఖపట్నం వారి ఆఫీసునుండి 6-5-68 తేదీ వరకు టెండరు షెడ్యూళ్ళు ఖరీదు తొంభై ఆఫీసరు, భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్సు లిమిటెడ్, వ్యాసనగర్, విశాఖపట్నం-4 వారికి (మరే ఇతర ఆఫీసరు పేరునకు పంపరాదు) వెళ్లించి పొందవచ్చును.

టెండరు సీల్డు కవర్లలో, చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు భారత్ హెవీ ప్లేట్ అండ్ వెజల్సు లిమిటెడ్, వర్క్స్ సైట్ సెట్టయ్యపాలెం, విశాఖపట్నం వారికి 1-6-1968 తేదీకి ముందుగా లేక ఆరోజు మధ్యాహ్నం 3 గంటలవరకు అందుకొనగలరు, అదే దినము అటుపిమ్మట త్వరలోనే ఆ సమయములో హాజరుకాదలచిన టెండరర్లకు తెలుపబడును. సీలు టెండర్లుగల కవరుమీద యీక్రింది వివరములు వ్రాయవలెను

Tender For Guest House-CUM-Club Due on 1-6-1968

క్రింద కాంట్రాక్టు వివరములనుతెలియవరచని అసంపూర్తి టెండర్లు లేక అన్ని టెండరు మొత్తములను గుర్తించని టెండర్లు అప్పటికప్పుడే నిరాకరింపబడును. అన్నముగా లేదా టెండర్లు నిరాకరింపబడును.

ఏ కారణమును కనబరచకుండా, చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, యే టెండరు లేక అన్ని టెండర్లను నిరాకరించు లేక అంగీకరించు హక్కు రిజర్వు చేసికొనియున్నారు.

వి. ఎల్. ఎన్. రావు,

చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు.

మీ పళ్లు నాశముకాకుండా బలపరచు గొప్ప సాధనము

బినాకా ఫ్లోరైడ్

పళ్ళు ఎందుకు చెడిపోతాయి?

ముందు,పళ్ళలో ఇరుక్కొన్న ఆహారపుటణువులు ఆమ్లములుగా విడిపోతాయి.

తరువాత, ఆమ్లములు పళ్ళకు రక్షణ ఇచ్చే దంతికను బలహీనం చేస్తాయి. ఫలితం-పళ్ళయొక్క ధాతువులు నాశకారక క్రిముల చర్యకులోనై, చెడిపోతాయి. దీనివలన నొప్పి పుట్టే పంటిపుప్పి తయారై, బహుశా పళ్లుకూడా ఊడిపోవచ్చు.

ఏం చేయాలి

పంటి దంతికను ఫ్లోరైడుతో బలపర్చండి. ఫ్లోరైడ్ దంతికతోచేరి, నాశమును ఎదుర్చుటకు పళ్ళకు అదనపు ధృఢత్వమును ఇస్తుంది.

ఎలా చేయాలి

బినాకా ఫ్లోరైడుతో క్రమంగా పళ్లు తోమండి. ఈ ఒక్క టూత్‌పేస్టులో మాత్రమే చురుకైన ఫ్లోరైడ్ మిశ్రణము-సోడియమ్ మోనోఫ్లోరో ఫాస్ఫేటు-కలిసి ఉంది. ఇంకా, అప్పుడప్పుడు పళ్ళను మీ దంతవైద

ప్రాథమిక్ ఫలితాలు

(5 వ పేజి తరువాయి

నుంచి 03 10 11 16 17 19 25
నుంచి 28 30 32 35 37 41 42
47 51 59 61 62 63 66 70
నుంచి 73 76 82 86 88 91 96
900 04 11 13 నుంచి 16 18 19
22 25 27 29 31 46 60 62
67 70 71 72 76 77 84 85
86 92
3007 19 22 28 34 52 53
58 63 64 69 70 71 74 78
79 82 85 87 89 91 నుంచి 94
96 97 98 106 08 10 11 18
23 31 32 33 38 39 42 43
44 47 నుంచి 52 57 నుంచి 63
65 నుంచి 70 72 77 80 88 89
90 91 93 94 99 200 09 11
14 16 25 26 28 38 40 45
46 54 56 57 61 64 66 67
69 70 72 73 75 నుంచి 78 81
82 83 88 89 91 92 93 97
98 99 300 02 07 08 10 24
26 31 40 44 49 55 57 58
60 63 67 68 73 81 82 85
89 91 93 97 404 08 09 14
20 33 నుంచి 36 38 42 48 నుంచి
52 57 58 62 63 70 72 74
76 78 79 85 86 96 99 500
03 06 07 08 10 12 నుంచి 19
21 23 27 33 34 36 37 40
41 43 46 54 55 57 60 61
62 65 67 69 నుంచి 72 75 78
80 83 86 నుంచి 89 91 96 602
05 07 13 14 22 నుంచి 26 30
32 34 37 38 44 45 49 52
57 నుంచి 60 63 64 68 69 70
71 73 77 78 80 84 87 89
90 91 93 94 95 97 98 701
నుంచి 05 07 నుంచి 10 12 15 16
17 20 23 26 28 29 31 32
35 36 40 46 47 54 57
60 65 66 69 70 71 74
75 78 నుంచి 88 91 93 నుంచి 99
800 01 02 05 06 07 10 12
14 19 20 21 24 28 30 38
45 47 63 64 65 69 73 80
87 89 90 91 93 95 96
98 907 10 11 12 24 28 29
నుంచి 36 38 40 44 నుంచి 47
నుంచి 55 59 60 63 64 67
73 75 78 79 81 82 83
87 88 89 92
4002 09 23 31 32 45 48
నుంచి 54 56 60 62 64 65
72 75 77 82 86 88 96 100
02 08 09 11 14 22 26
41 50 54 55 57 59 61
64 65 73 76 80 85 86
96 99 204 06 07 10 14
20 23 28 31 35 45 49
53 54 57 60 నుంచి 63 66 67
74 నుంచి 79 87 నుంచి 95 300
04 06 08 నుంచి 22 24 32
45 46 47 52 53 54 56
59 60 61 62 69 72 73
79 81 82 83 86 89 90 91
93 నుంచి 96 98 401 06 39
నుంచి 48 52 57 నుంచి 61 63
66 68 నుంచి 75 79 80 81
నుంచి 88 90 92 93 94 98
506 08 17 19 26 27 29
34 35 36 41 44 45 52
56 58 59 61 63 65 67
75 76 77 83 88 94 95
99 600 01 03 నుంచి 07
10 12 13 16 19 21 23
31 34 36 40 42 44 46
51 57 59 61 63 65 67
71 72 86 87 88 90 94
97 98 700 01 03 04 08
16 18 19 29 35 36 37
49 56 61 64 65 67 68
74 75 77 84 85 87 88
95 99 801 09 10 13 16
22 23 26 నుంచి 30 38 39
42 46 50 59 61 66 69
72 74 నుంచి 77 79 నుంచి 84
91 92 94 99 902 07 10
13 14 16 నుంచి 20 24 25
32 39 40 44 46 48 50
53 56 60 77 80 83 89
93 98
5000 04 06 నుంచి 10 12 14
18 19 20 23 నుంచి 26 29
32 34 35 42 43 48 49
55 56 66 69 76 77 79
నుంచి 83 86 నుంచి 95 97 98 103
నుంచి 06 11 13 నుంచి 18 20 27
30 38 39 45 49 50 56 57
62 63 64 66 67 70 71
75 నుంచి 78 81 83 86 89
99 201 03 నుంచి 06 10
14 15 20 21 25 27 37
నుంచి 40 46 నుంచి 50 52 నుంచి
62 65 68 నుంచి 73 78 నుంచి
85 నుంచి 88 91 93 95 నుంచి
301 నుంచి 09 11 నుంచి 14
35 40 41 44 46 47 51
53 55 57 60 61 67 69
75 77 78 79 83 84 85
89 93 94 96 నుంచి 99 401
03 05 నుంచి 09 12 నుంచి 16
20 నుంచి 26 30 32 34 35
38 39 41 43 45 47 49
53 55 57 నుంచి 65 67 69
72 74 75 77 78 81 85
88 89 92 96 98 99 500
04 07 నుంచి 10 16 నుంచి 20
24 నుంచి 27 29 30 32 34
42 43 44 46 47 48
51 నుంచి 66 68 70 నుంచి 74
76 నుంచి 80 83 85 86 87 89
90 91 93 95 99 600 02 04
05 07 నుంచి 10 14 15 16 18
24 25 26 29 35 నుంచి 40 42
44 50 52 53 55 56 57 61
62 66 67 71 72 74 75 77
నుంచి 80 82 84 89 92 93 94
98 99 700 04 05 06 09 12
నుంచి 15 17 నుంచి 24 29 30 32
36 38 40 42 46 48 నుంచి 51
55 60 నుంచి 64 66 68 70 నుంచి
74 77 78 81 82 83 86 89
90 94 96 802 08 09 11 22
23 24 26 27 28 30 31 32
34 నుంచి 37 39 40 41 46 49
51 53 57 59 60 62 63 65
66 68 69 71 75 79 80 83
84 88 89 901 02 06 07 09
14 16 నుంచి 20 23 నుంచి 27 29
34 41 42 43 45 46 47 50
51 54 55 61 నుంచి 65 70 71
73 74 77 78 84 85 90 91
92 93 97 99
6000 02 04 నుంచి 08 10 11
13 14 15 17 18 20 21 23
24 31 33 34 35 37 40 42
44 48 49 55 58 59 62 64
66 70 71 73 74 75 83 85
87 97 99 101 నుంచి 05 07
08 09 11 13 17 నుంచి 27 32
35 40 41 43 48 51 56 57
62 63 66 నుంచి 70 73 74 78
నుంచి 83 85 86 88 89 206
07 10 11 17 22 24 నుంచి 30
34 41 నుంచి 44 46 47 50 51
8 69 71 74 81 నుంచి 84 88
91 300 05 11 14 24 26 29
38 39 42 44 45 49 51 53
54 57 61 62 70 71 73 76
77 80 82 నుంచి 85 403 04
08 10 12 13 16 18 19 22
23 29 33 36 43 47 48 50
52 55 56 57 59 60 61 63
67 70 71 76 నుంచి 80 82 83
85 87 91 94 96 502 05 06
08 నుంచి 11 14 16 19 26 27
31 35 36 38 నుంచి 41 45 48
49 51 నుంచి 54 57 60 62 64
68 72 73 74 80 81 82 85
నుంచి 89 95 నుంచి 98 601 12



ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 21 న నల్గొండజిల్లా భోన్గిరిలో సీడ్ మిక్సింగ్ ప్లాంట్‌కు ప్రారంభోత్సవం చేశారు

చేనేత పరిశ్రమాభివృద్ధికి జాతీయపథకం ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి: మంత్రి శ్రీ నారాయణరెడ్డి వివరణ

చీరాల, ఏప్రిల్ 27: చేనేత పరిశ్రమాభివృద్ధికి ఒక జాతీయ పథకం ఉండటం ఎంతైనా అవసరమని, ఇందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇక్కడకు సమీపంలో గల వేటపాలెంలో మొన్న జరిగిన మద్రాసు చేరుమాళ్ళు ఉత్పత్తిదారుల సభను ప్రారంభిస్తూ న్యాయశాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి పేర్కొన్నారు.

గుంటూరు, నెల్లూరు, చిత్తూరు జిల్లాల నుంచి చేనేత పారిశ్రామికులు యీ సభకు హాజరయినారు. చీరాల సహకార మూలు మిల్లు అధ్యక్షులు శ్రీ తాళ్ళ కోటీశ్వరయ్య అధ్యక్షత వహించారు. వేటపాలెం పంచాయితీ మాజీ అధ్యక్షులు శ్రీ బండ్ల వెంకటేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఐక్యరాజ్యసమితిలో అమెరికా శాశ్వత ప్రతినిధిగానియమితులైన జార్జి డబ్ల్యు. బాల్

చేనేత కాంగ్రెసు నాయకులు శ్రీ ప్రగడ కోటయ్య ప్రసంగించారు. శాసన మండలి సభ్యులు శ్రీ అక్కల కోటయ్య, జాండ్రపేట పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ వెంకటేశ్వర్లు, శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావులు కూడా ప్రసంగించారు.

చేనేత పారిశ్రామికుల సమస్యలపట్ల ప్రభుత్వం తగినంత శ్రద్ధ తీసుకొంటూనే వున్నది. ప్రణాళికలో యీ పరిశ్రమాభివృద్ధికి తగినంత నిధులు కేటాయింపబడడం లేదు. ఏ సమస్య ఆయినా పరిష్కరింపబడాలంటే అది కృష్ణంగా తెలిసి వుండాలి అని మంత్రి నారాయణరెడ్డి అన్నారు.

చేరుమాళ్ళు తయారు చేసేవారి ప్రతినిధులతో కలిసి ట్రేడ్‌కమీషన్‌ను విదేశాలకు పంపించాలని నైజీరియా, ప్రభుత్వం విధించిన దిగుమతి మన్నుల విధానములో కేంద్రం రాయబారాలు జరిపి యీ బట్ట ఎగుమతులకు తోడ్పడాలని, ప్రీమియం పేరుతో భారత నూలుమిల్లుల—ఫెడరేషన్ వసూలుచేస్తున్న డబ్బులో యీ నూలును వుపయోగిస్తున్న దామాషాను కేటాయించి చేనేత బట్టల ఎగుమతుల ప్రోత్సాహానికి వుపయోగించేటట్లు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అర్థిస్తూ సభలో తీర్మానాలు చేశారు.

మంత్రి శ్రీ నారాయణరెడ్డి 25వ తేదీ ఉదయం శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ అక్కల కోటయ్య తదితర అధికారులతో కలసి వాడరేవును దర్శించారు. అచట వాడరేవును రేవుగా చేయుటకు వున్న వసతులపై అధికారుల, అనధికారులతో చర్చలు జరిపారు. ఆ తరువాత త్రోవలో కుందేరు ప్రాంత ప్రజల సమావేశంలో పాల్గొన్నారు.

మంత్రి చీరాల సహకార మూలు మిల్లును దర్శించి అచట జరుగుచున్నపనిని తనికీ చేశారు. మిల్లు అధ్యక్షులు శ్రీ తాళ్ళకోటి వీరయ్య మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఆర్. కుప్పురావు మంత్రిగారికి స్వాగతం చెప్పారు. అధ్యక్షులుమిల్లు చరిత్రను, జరుగుచున్న పనిని గురించి తెలుపుతూ ఒక నోటును మంత్రి గారికి సమర్పించారు.

రాజభవన్‌ల పైఅధికధరల ప్రభావం

ప్రభుత్వం కేటాయింపులు భవనాల నిర్వహణకు సరిపోని పరిస్థితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: ప్రభుత్వ సౌధాలు, అధికారానికి చిహ్నాలయిన రాజభవన్‌లపై కూడా అధిక ధరల ప్రభావం పడ్డది.

గవర్నర్ల గృహాల నిర్వహణ ఖర్చులో పొదుపు చేయాలని కేంద్రం పట్టుదలతోవున్నప్పటికీ, వివిధ అలవెన్సుల రేటును పెంచాలన్న కోరిక నానాటికీ పెరుగుతున్నది.

ఎంతగా పొదుపు చేసినా, కొందరు గవర్నర్లు ఖర్చుల భారాన్ని గురించి బాధపడుతున్నట్లు చెప్పబడుతున్నది. ఈ మధ్య రాజధానికి వచ్చిన ఒక గవర్నర్, రాజభవన్‌కు అధికారులను అప్పోయించడానికి తాము సిగ్గుపడుతున్నామనీ, రాజభవన్ అంతా మురికిగా వుంటున్నదనీ పేర్కొన్నారు.

రాజభవన్‌లోని తివాచీలు కనీసం 30 సంవత్సరాల క్రిందటవనీ, అవి పాత పేలికల వలె కనిపిస్తున్నవనీ ఆయన చెప్పారు. వాటిన్నిటినీ తొలగించి క్రొత్తవి ఏర్పాటు చేయవలసివున్నదనీ కాని నిధుల కొరత వల్ల తాము ఆ పని చేయలేక పోతున్నామనీ ఆయన వివరించారు. ఈ పరిస్థితుల్లో తాము చేయగలిగింది పాత తివాచీలను తొలగించడమేనని ఆయన చెప్పారు.

గవర్నర్లకు యిప్పుడు యిస్తున్న దానికన్న తక్కువ జీతం యిచ్చి, నిర్వహణ కష్టమైన రాజభవన్‌లబదులు ప్రభుత్వం నిర్వహించే నిరాడంబరమైన గృహం వాటా యిస్తే మంచిదని యిక్కడకు వచ్చిన గవర్నర్లు పేర్కొంటున్నారు.

11 రాజభవన్‌ల ఖర్చు కోసం 1966—67 లో 8 లక్షల రూపాయలు అదనంగా మంజూరు చేయటం జరిగిందని యిటీవలనే దేశీయాంగమంత్రి శ్రీ చవాన్ పార్లమెంటులో తెలియజేశారు.

1966—67 కు గాను పశ్చిమబెంగాల్ రాజభవన్‌కు అదనంగా ఆరు లక్షల 54 వేల రూపాయలు మంజూరు చేసే విషయం పరిశీలనలో వున్నది.

రాజ్యాంగం ప్రకారం గవర్నర్ల జీతం5500 రూపాయలుగా నిర్ణయించబడింది. గవర్నర్ల అలవెన్సులు, ప్రత్యేక సదుపాయాల ఉత్తర్వు క్రింద వివిధ అలవెన్సులు నిర్ణయించబడినాయి.

గవర్నర్ల అధికార నివాసాలు, సిబ్బంది క్వార్టర్లు, తోటలు, అధికార రైల్వేసెలూన్లు, నదీ ప్రయాణ సాధనాలు, విమానాలు, కార్లు, మోటరైనవాటి నిర్వహణ ఖర్చు, ప్రయాణ సెలవుభత్యాలు, మోటరైనవి ఈ ఉత్తర్వులో నిర్ణయింపబడుతాయి.

గవర్నర్‌గాని, ఆయన కుటుంబ సభ్యులుగాని స్వంత వినియోగానికి దిగుమతి చేసుకున్న వస్తువులపై కస్టంస్ సుంకం విధించబడదు.

రాజభవన్‌లోని పాత సామాన్ల స్థానే కొత్తవి అమర్చుకొనడానికి గవర్నర్లకు యిచ్చే అలవెన్సుల గరిష్ట పరిమితి, బొంబాయి, గవన్ కిండ్‌లోని రాజభవన్‌లకు 1,13,000 రూపాయలు నిర్ణయం కాగా షిల్లాంగ్‌లోని గవర్నర్ నివాసానికి 40 వేలు నిర్ణయించబడింది.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సిబ్బంది వినోదాలు సామాన్ల నిర్వహణ మరమ్మత్తులు, మోటారు కార్లు నిర్వహణ, పర్యటన ఖర్చులకు గాను సాలీనా 2 లక్షల 73 వేల రూపాయలు ఖర్చు పెట్టుకోవచ్చును. బొంబాయి గవర్నర్‌కు 5 లక్షలు, పశ్చిమబెంగాల్ గవర్నర్‌కు 3 లక్షల 70 వేలు, మద్రాసు గవర్నర్‌కు 3 లక్షల 20 వేల రూపాయలు అనుమతించబడినాయి.

తోటల నిర్వహణ, మరమ్మత్తులకు, విద్యుచ్ఛక్తి, నీటి సప్లయి, స్థానిక పన్నులకు విడిగా కేటాయింపులు జరిగాయి.

స్వాతంత్ర్యానంతరం గవర్నర్లు కేంద్ర అధికారులతో 'సంప్రదింపుల' కోసం తరచుగా న్యూఢిల్లీ రావడం ప్రారంభమైంది. మామూలుగా వారితోపాటు చెప్పుకోతగ్గ పరిమాణంలో సిబ్బంది వుంటుంది.

దేశీయాంగ శాఖ ఈ మధ్య ఒక సర్క్యులర్ పంపుతూ తరచుగా ఢిల్లీ రావద్దని గవర్నర్లను కోరింది.

బీహార్ పి.ఎస్.పి.లో తీవ్ర విభేదాలు?

పార్టీనాయకుల పరస్పరవిరుద్ధ ప్రకటనలు

పాట్నా, ఏప్రిల్ 28 : బీహార్ ఐక్య సంఘటన మంత్రి వర్గంలో పాల్గొనడం పి. ఎస్. పి.లో సంక్షోభంగాని, విభేదాలు గాని ఏర్పడుతోలేదని బీహార్ పి. ఎస్. పి. పార్లమెంటరీ సంఘం శ్రీ బసంత్ చంద్రఘోష్, మాజీ కార్మిక మంత్రి శ్రీ బస్వాన్‌సింహ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ శిశిర్‌కుమార్ నిన్నయిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో స్పష్టం చేశారు.

భోలాశాస్త్రి మంత్రి వర్గంలో చేరాలని మొన్న యిక్కడ సభ్యుల కోరిక ప్రకారం జరిగిన రాష్ట్ర కార్య నిర్వాహక వర్గ సమావేశంలో జరిగిన నిర్ణయం జాతీయ కార్య నిర్వాహక వర్గం నిర్ణయానికి అనుగుణంగా జరిగినదేనని వారు చెప్పారు.

ఈ సమస్య పరిశీలనకు మే 6న రాష్ట్ర పి. ఎస్. పి. అధ్యక్షుడు సమావేశం ఏర్పాటు చేసి ఉండగా మొన్నటి సమావేశం ఎందుకవసరమైందని అడగ్గా, బీహార్‌లోని కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రయత్నించే కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరోధించేందుకు సత్వర నిర్ణయం అవసరమని వారు పేర్కొన్నారు.

అప్రతిష్టపాలైన కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన వచ్చేటు చేసి, ఆ దరిమిలా అధికారంలో దూరడానికి రాష్ట్రంలో ఉన్న అస్థిరతను వినియోగించుకొన జూస్తున్నారని, ఈ పరిస్థితిని అంతమొందించడానికి మొన్నటి నిర్ణయం జరిగిందనీ వారు వివరించారు.

అయితే మొన్నటి నిర్ణయం జాతీయ కార్య నిర్వాహక వర్గం నిర్ణయానికి, ఆదేశానికి విరుద్ధమని రాష్ట్ర ఎస్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. సింగ్ నిన్న సాయంత్రం విలేఖరులతో మాటాడుతూ చెప్పారు.

రికీ ఆమోదనీయమైన ప్రవర్తననిబంధనావళి అనుసరణ జరగాలని జాతీయ కార్య నిర్వాహక వర్గం పెట్టిన షరతులు నెరవేర్చినవని ముగ్గురు నాయకులు పేర్కొన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలవైఫల్యం

ఎస్. ఎస్. పి. నాయకుని విమర్శ

కొచ్చిన్, ఏప్రిల్ 27: ప్రజలశ్రేయస్సుకై అమలు చేయదలచిన కనీస కార్యక్రమాన్ని వివిధరాష్ట్రాలలోని కాంగ్రెసేతర మంత్రి వర్గాలు అమలు చేయనందుననే అవి విఫలమైనవని అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్‌సేవక్ యాదవ్ నేడిచ్చట పేర్కొన్నారు.

విలేఖరుల సమావేశంలో శ్రీ యాదవ్ ప్రసంగిస్తూ, కాంగ్రెసేతర ప్రభుత్వాలలోని అన్నిపార్టీలూ తమస్వప్రయోజనాలకై ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకుంటున్నట్లు అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాలలోని ముఖ్యమంత్రులందరూ—ఒకరిద్దరు మినహాయిస్తే—యిదివరకటి కాంగ్రెస్ ప్రభుత్వాలలో మంత్రులుగా పనిచేసినవారే. కాబట్టి వారివలన విప్లవాత్మకమైన కార్యక్రమం అమలు జరుగదు అని గూడా ఆయన అన్నారు.

టోక్యో, ఏప్రిల్ 26 : వియత్నాం యుద్ధానికి వ్యతిరేకంగా రెండు దఫాలుగా నేటిరాత్రి జరిగిన ఆందోళనలో 130 మంది అతివాద విద్యార్థులు, పోలీసులు గాయపడ్డారు. గాయపడినవారిలో 72 మంది పోలీసులు, 58 మంది విద్యార్థులు.

ఉపరాష్ట్రపతి విజయ రహస్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజయవంతమైన జీవితం గడపడంలోగల రహస్యం ఏమిటి?

ఆయన ప్రతిరోజు తమ విశ్రాంతి కాలంలో కొంతభాగాన్ని తమ పిల్లలతోను, మనుమలతోను గడపడమే ఈ విజయ రహస్యం.

నిన్న యిక్కడఅఖిలభారతలలితకళల థియేటర్‌లో శంకర్స్ చిత్రకళా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులందజేస్తూ ఆయన పై విషయం ఒప్పుకున్నారు.

"బ్లీడింగ్ మద్రాసు" వస్త్రాల ఎగుమతుల తగ్గుదల

మద్రాసు, ఏప్రిల్ 27 : అమెరికాలో "బ్లీడింగ్ మద్రాసు" రకం వస్త్రాల ఎగుమతులను పెంపొందించడానికి చేనేత వస్త్రాల ఎగుమతి సంస్థ నిర్వహించిన ప్రచారోద్యమం ఇంత వరకూ ఎలాంటి ఫలితాలు ఇవ్వలేదని చేనేత వస్త్రాల ఎగుమతి అభివృద్ధి మండలి ప్రతినిధి ఒకరు నేడిక్కడ యు. ఎస్. ఐ. విలేఖరికి తెలియ జేశారు.

గత మూడు సంవత్సరాలలోను "బ్లీడింగ్ మద్రాసు" వస్త్రాల ఎగుమతి బాగా దెబ్బతిన్నదని ఆయన అన్నారు.

1965లో వీటి ఎగుమతులు 6.13 కోట్ల రూపాయిల మేరకు ఉండగా, గత సంవత్సరం 1.6 లక్షల రూపాయిలకు పడిపోయిందని ఆయన చెప్పారు.

ప్రస్తుత సంవత్సరంలో 10 లక్షల రూపాయిల మేరకు ఎగుమతులు సాధించాలని ఎగుమతి అభివృద్ధి మండలి లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ప్రస్తుత సూచనలు అంత ప్రోత్సాహకరంగా లేవని ఆయన అన్నారు.

అమెరికాలో మార్కెట్ పరిస్థితులలో మార్పులు రావడం, జపాన్ వంటి ఇతర దేశాల నుంచి పోటీ ఎక్కువ కావడం, ఈ రకం వస్త్రాల ఎగుమతి బాగా దెబ్బ తినడానికి కారణాలని ఆయన తెలిపారు.

—:o:—

చెరకు రైతుల అదనపు శిస్తులు

రెవెన్యూమంత్రి హామీ

విజయవాడ, ఏప్రిల్ 28 : ఉయ్యూరు చెరకు ఉత్పత్తిదారుల కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ అనుమోలు రాజారావు, కార్యదర్శి శ్రీ పుట్టగుంట శివరామ కృష్ణారావు కృష్ణా జిల్లా చెరకు రైతులకు విజ్ఞప్తిచేస్తూ నేడీక్రింది ప్రకటన చేశారు:—

"ఈ రోజున మేము, శ్రీ బండి వెంకట కృష్ణయ్య, యార్లగడ్డ సూర్యప్రకాశరావు, కంచెర్ల గోపాలకృష్ణయ్య, అన్నే కోటేశ్వరరావు (ఉప్పలూరు) మొదలయిన వారము రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ వి. బి. రాజు గారిని ముక్త్యాలలో కలసి కృష్ణాజిల్లాలోచెరకు పండించు భూములపై అదనపు శిస్తును ఒక నిర్ణీత విధానము లేకుండా వసూలు చేయుచున్నారుగాన సదరు శిస్తు వసూలు నిలుపుదల చేయించ వలసినదిగా కోరియున్నాము. అచ్చటనే యున్న రెవెన్యూ అధికారితో మాట్లాడి చెరకు పండించినందుకు వసూలు చేసే అదనపు శిస్తులను అవుపదల చేయవలసినదిగా చెప్పారు. ఇందును గురించి తగిన ఉత్తర్వులు కూడ అధికారులకు త్వరలో అందచేస్తామన్నారు. కాన కృష్ణాజిల్లా చెరకు రైతులు ఎవ్వరూ చెరకు పండించిన భూములకు ఎట్టి అదనపు శిస్తు యిప్పుడు చెల్లించ నవసరము లేదు. ఎవరైనా చెల్లించమని వత్తిడిచేసినా కృష్ణాజిల్లా కలెక్టరు గారికి గాని లేక రెవెన్యూ అధికారికిగాని తెలియపర్చుకొనకోరుచున్నాము"

అలన్ గ్రిఫిత్ మృతి

లివర్ మార్పిడి జరిగిన ఆస్ట్రేలియా వాసి

సిడ్నీ, ఏప్రిల్ 28: ఆస్ట్రేలియాలోమొదటి సారిగా కాలేయం బదలాయింపు జరిగిన శ్రీ అలన్ గ్రిఫిత్ నిన్న యిక్కడ ఒక ఆసుపత్రిలో మూత్రపిండాల వ్యాధి కారణంగా మరణించారు. ఆయన వయస్సు 45 సంవత్సరాలు. ఆయనకు అయిదుగురు పిల్లలున్నారు.

మంగళవారం నాడు కాలేయం బదలాయింపు జరిగింది. ఆయనను బతికించడంకోసం డాక్టర్లు, నర్సులు అహోరాత్రాలు శ్రమపడ్డారు. ఆయన పరిస్థితి మొదటినుంచీ విషమంగానే వుంటూవచ్చింది.

జాతీయస్థాయిలో కాంగ్రెస్‌కే బలం: అన్నాదురై అభిప్రాయం

న్యూహావెన్, ఏప్రిల్ 27 : అద్యతన భావిలో జాతీయ స్థాయిలో కాంగ్రెసు పార్టీని త్రోసి రాజనగలిగిన పార్టీ భారత్‌లో ఉండగలదని తాను భావించడం లేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై అమెరికాలోని యేల్ విశ్వవిద్యాలయం విద్యార్థుల గోష్ఠిలో చెప్పారు.

యేల్ విశ్వవిద్యాలయంలో గత గురువారం నాడు శ్రీ అన్నాదురై విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

జాతీయ స్థాయిలో కాంగ్రెసు పార్టీ వలె సమన్వయ పూర్వకమైన బలంఉన్నపార్టీలేదని ఆయన అన్నారు.

భవిష్యత్తులో ఏదో ఒకరోజు రాజకీయావసరాల కోసం వివిధ రాష్ట్ర పార్టీలు ఒక సమాఖ్యగా ఏర్పడే అవకాశం లేక పోలేదని శ్రీ అన్నాదురై అన్నారు. అయితే అఖిల భారత పార్టీకి ఒక విధంగా పునాదిగా ఉండగల స్థాయి బలం ఏ రాష్ట్ర పార్టీకి లేదని ఆయన అన్నారు.

భారత దేశంలో సోవియట్ అనుకూల వామపక్ష కమ్యూనిస్టు పార్టీకి, చైనా అనుకూల అతివాద కమ్యూనిస్టు పార్టీకి భేదం ఏమిటి అని ఒక విద్యార్థి ప్రశ్నించారు.

"నేను అనేక రహస్యాలను బేధించాను. కాని యిదిమాత్రం నా శక్తికి మించిపోయింది" అని శ్రీ అన్నాదురై సమాధానం యిచ్చినప్పుడు అందరూ విరగబడి నవ్వారు.

కొంత మంది భారతీయులు సూచిస్తున్నట్లు 'పార్టీ రహిత ప్రభుత్వ వ్యవస్థ' విషయమై మీ అభిప్రాయం ఏమిటి ? అని మరొక విద్యార్థి ప్రశ్నించారు.

ఇప్పుడు కొన్ని కమ్యూనిస్టు రాజ్యాలలో ఉన్న 'పార్టీ రహిత' పద్ధతికి యిది దారితీయవచ్చునని, యిది భారత ప్రజాస్వామిక వ్యవస్థకు ప్రమాదం అని ఆయన అన్నారు.

టిమోతీ డ్వైట్ కళాశాల శాఖాధిపతులతో కుటుంబాల వారికి మద్రాసులో జరిగిన ప్రపంచ తమిళ మహాసభ తాలూకు డాక్యుమెంటరీ ప్రదర్శించబడినది.

యేల్ విశ్వవిద్యాలయ శాఖాధిపతులతో కలసి శ్రీ అన్నాదురై నిందు ఆరగించారు. గురువారం మధ్యాహ్నం శ్రీ అన్నాదురై యేల్ విశ్వవిద్యాలయం విద్యార్థులతో గడిపారు.

FREE 100 Rita
తగిన "నినాదం" వ్రాసి
రీటా కుట్టు యంత్రము పొందండి
వివరాలకు మీ సమీపమందలి రీటా డీలరును కలుసుకోండి
ఆఖరు తేదీ దగ్గరపడుచున్నది
GAYATRI

పుష్పులంగా పంటలను పండించుకోండి
వర్తింగ్‌టన్ - సింప్సన్
టైప్ DM మోనోబ్లాక్ సెంట్రిఫ్యూగల్
పంపులతో
తయారుచేయువారు:
బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
13/15, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-1.
(పంపు ఫ్యాక్టరీలు: మద్రాసు & బెంగుళూరు)
ఆంధ్ర ప్రదేశ్‌లో మా బ్రాంచులు:
• 27-23-24, గోపాల రెడ్డి రోడ్ గవర్నర్ పేట, విజయవాడ-2
• 183/184, శాస్త్రిపతి రోడ్, సికింద్రాబాద్
• కైగ్ కోర్ట్, ఫోర్ట్ స్ట్రీట్, విశాఖపట్టణం

నాటి లేని థంబ్-గ్రిప్ మరియు ప్రసిద్ధికెక్కిన ఎంఖర్-గ్రిప్ గల టూత్ బ్రష్
ఇది మాత్రమే
ఆర్యన్ సాటిలేనివి
ఇది చాలా బాగుగా శుభ్రపరుస్తుంది.
చాలా ఎక్కువ కాలము మన్నుతుంది
స్టాండర్డ్, డిలక్స్ మరియు సూపర్ క్వాలిటీలో హార్డ్, మీడియమ్ మరియు సాఫ్ట్ గ్రేడ్స్‌లో లభిస్తుంది.
బేబీ మరియు జూనియర్ సైజులలో కూడ లభిస్తుంది.
ఆర్యన్ షేవింగ్ బ్రష్‌లు సమృద్ధిగా మరగ నిచ్చు మన్నుగా గెడమును గీసుకోనీయవు
STERILISED ARYAN TOOTH BRUSH NYLON
ఖుఖమర్ వలె మెత్తగా నుండుటకై ప్రత్యేకంగా తయారుచేయబడి, శ్రద్ధతో ఎంచబడిన అతి మేలు రకపు నైలాన్ నుండి సూపర్ మరియు డిలక్స్ టూత్ బ్రష్‌లు తయారు చెయ్యబడినవి.
Aryan
పనితనమునకు, నాణ్యతకు నమ్మకమైన గుర్తు!

S&C
మీకు హామీ
అద్భుతంగా, సునిశితంగా గీయడం అత్యవసరం. అప్రామాణ్యాలు మీకు తక్కువగా వచ్చేయడానికి అవకాశమైనా ఇవ్వగలవు. కళ్ల మిరుమిట్లు గొలిపేలా వెలుగు నిచ్చే అవకాశం అప్రామాణ్యత ఇవ్వండి.
S&C
Osram అద్భుతమైన ల్యాంపు
S&C మీకు హామీ
TRADE MARK USED UNDER LICENCE FURNISHED BY THE GENERAL ELECTRIC COMPANY

nted and Published for Nageswara Rao by
ed. by S. Radhakrishna at the Andhra Pra
Gandhi Nagar, Vijayawada 3. Editorial
Phone: Vijayawada 5667 52/6